మీ గళం..మా కళం...

# నమస్తే హైదరాబాద్

NAMASTHE HYDERABAD

తెలుగు దిన పత్రిక

RNI No: APTEL/2012/45237

| రంగారెడ్డి | గురువారం | 4-09-2025 | సంపుటి : 14 | సంచిక :89 | పేజీలు :8 | వెల : 3 రూ |
|---|---|---|---|---|---|---|
| RangaReddy | Thursday | 4-09-2025 | Volume :14 | Issue:89 | Pages:8 | Cost : 3 |



విలేకరులు కావలెను

నిత్యనూతనంగా వెలువడుతూ విశేష ప్రజాధరణ పొందుతున్న నమస్తే హైదరాబాద్ తెలుగు దిన పత్రికకు తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లా, మండల కేంద్రాలలో విలేకరులు కావలెను.

సీనియర్‌లకు ప్రాధాన్యం కొత్తవారికి అవకాశం

Ph: 9912580066


## కన్నీటి పర్యంతం



నమస్తే హైదరాబాద్ : హైదరాబాద్, సెప్టెంబర్ 03: రెండు దశాబ్దాల పాటు పార్టీ కోసం కష్టపడి పని చేస్తే.. చివరకు తనకు సస్పెన్షన్ దక్కిందంటూ ఎమ్మెల్సీ కవిత ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం హైదరాబాద్‌లోని తెలంగాణ జాగృతి కార్యాలయంలో ఆవె విలేకర్లతో మాట్లాడుతూ.. వివరణ కూడా కోరకుండా తనపై సస్పెన్షన్ వేటు వేశారన్నారు. బీఆర్ఎస్ పార్టీలో ఉన్న సమయంలో తాను పార్టీ కోసం, తెలంగాణ కోసం మాత్రమే కష్టపడ్డానని ఈ సందర్భంగా ఆవె గుర్తు చేసుకున్నారు. అమ్మకు కూడా దూరంగా ఉండాల్సి రావడం బాధగా ఉందన్నారు. అయితే తాను ఏ పార్టీలో చేరాలని అనుకోవడం లేదని స్పష్టం చేశారు. తనకు ఏ పార్టీతో పని లేదని కుండ బద్దలు కొట్టారు. జాగృతి కార్యకర్తలు, అభిమానులతో మాట్లాడిన తర్వాతే భవిష్యత్తు కార్యాచరణను ప్రకటిస్తానన్నారు. బీఆర్ఎస్ పార్టీని హస్తగతం చేసుకోవాలనే కుట్ర జరుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు.నేను అలా అనలేదు..

బీఆర్ఎస్ ఉంటే ఎంత.. లేకుంటే ఎంత అని తాను అనలేదని ఎమ్మెల్సీ కవిత క్లారిటీ ఇచ్చారు. కేసీఆర్‌కు నష్టం చేసే పార్టీ ఉంటే ఎంత.. లేకుంటే ఎంత అని అన్నట్లు వివరణ ఇచ్చారు. సోషల్ మీడియాలో తనపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తన శరీరం బీఆర్ఎస్ అయితే.. తన ఆత్మ జాగృతి అని అభివర్ణించారు. తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీకగా తాను పని చేశానన్నారు.

నేను ఏం చేయలేదా?

బీఆర్ఎస్‌లో తన భాగస్వామ్యం ఏం లేదా? అంటూ సందేహం వ్యక్తం చేశారు. హరీష్‌రావు, సంతోష్‌రావు భాగస్వామ్యం మాత్రమే ఉందా? అని అడిగారు. తన విషయంలో రెండు గ్యాంగులు జరగనిది జరిగినట్టుగా ప్రచారం చేశాయని మండిపడ్డారు. కేసీఆర్ దగ్గరకు వెళ్తే గన్‌మెన్లు తనను అడ్డుకున్నట్టు రాయించారన్నారు. లేఖ లీక్ చేసిన వ్యక్తులపై ఎందుకు చర్యలు తీసుకోలేదంటూ బీఆర్ఎస్ అగ్రనేతలను ఆమె ప్రశ్నించారు. పార్టీ తనపై సస్పెన్షన్ వేటు వేయడంతో.. తన పుట్టింటికి వెళ్లే పరిస్థితి లేదని.. తానకు అమ్మ అంటే చాలా ఇష్టమన్నారు. ఆమెను కలవలేక పోతున్నట్లు కవిత ఆవేదన వ్యక్తం చేశారు.

# నేను ఎవరి వెనకాల లేను



నమస్తే హైదరాబాద్ : మహబూబ్ నగర్: ఒకప్పుడు పాలమూరు వలసల జిల్లాగా ఉండేదని సీఎం రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. ఎక్కడ తట్ట పని, పార పని ఉన్నా పాలమూరు జిల్లా వారే కూలీలని తెలిపారు. అందుకు ప్రధాన కారణం మనం చదువులో వెనకబడి ఉండటమే అని పేర్కొన్నారు. స్వరాష్ట్రం వస్తే.. అభివృద్ధి జరుగుతుందని భావించామని చెప్పుకొచ్చారు. కానీ తెలంగాణ వచ్చాక కూడా అభివృద్ధి జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ముసాపేట మండలం వేముల %వా+ణ% కార్నింగ్ కంపెనీలో రెండవ యూనిట్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ మేరకు ఆయన మీడియాతో మాట్లాడారు..

నేను బాధ్యత తీసుకుంటా...

అప్పట్లో పాలమూరు విశ్వవిద్యాలయం కేవలం ఒక %ూ+% కాలేజీలా మాత్రమే ఉండిందని సీఎం రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. ఇప్పుడు రాష్ట్రాన్ని నడిపించే అవకాశం వచ్చిందని తెలిపారు. ఇపుడు విద్యా, ఉపాధి, అవకాశాలను జిల్లా అందిపుచ్చుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అప్పట్లో దివంగత నేత ఇందిరా గాంధీ %ూజ, ూ, దీజ%లకు భూములు అసైన్ చేసిందని పేర్కొన్నారు. ఇపుడు చదువుకుంటేనే తలరాత మారుతుందని స్పష్టం చేశారు. మీరు చదువుకోవాలంటే కావలసిన వసతుల కల్పన బాధ్యత తాను తీసుకుంటానని భరోసా ఇచ్చారు. గ్రీన్ ఛానల్ ద్వారా జిల్లా ప్రాజెక్టులకు నిధులు మంజూరు చేస్తున్నామని చెప్పారు.

భూమికి బదులు ఇందిరమ్మ ఇళ్లు ఇస్తాం..

కొడంగల్, నారాయణపేటకు ఎత్తిపోతల పథకం తెస్తే.. %చీ+u%లో ఫిర్యాదు చేస్తున్నారుని రేవంత్ రెడ్డి ఆరోపించారు. అక్కడ భూసేకరణ కోసం వెళ్తే.. రైతులు కొడంగల్లో ఇచ్చినట్లు రూ. 20 లక్షలు డిమాండ్ చేస్తున్నారని వివరించారు. కొడంగల్ పరిస్థితి వేరు.. నారాయణపేట పరిస్థితి వేరు అని స్పష్టం చేశారు. నారాయణ పేట వారికి కావాలంటే ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని అన్నారు. ఇక్కడ భూసేకరణ కోసం మంత్రి వాకిటి శ్రీహరి, ఎమ్మెల్యే పర్ణికారెడ్డి, కలెక్టర్‌లు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు.

ప్రతిపక్షాలు అడ్డుకుంటున్నాయి..

ప్రతిపక్షాలు.. ఈ ప్రాజెక్టులను అడ్డుకోవాలని ప్రయత్నిస్తున్నాయని రేవంత్ రెడ్డి మండిపడ్డారు. మీడియా కూడా లేనిపోని వార్తలకు అపోహలకు తావు ఇవ్వవద్దని విజ్ఞప్తి చేశారు. ఇక్కడ బ్రహ్మోస్ మిస్సైల్ ఉత్పత్తి చేపట్టేందుకు యత్నిస్తున్నామని తెలిపారు. ప్రతి నియోజకవర్గంలో అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్‌లకు స్థలాలను చూపించండని కోరారు. గతంలో మన పేదరికాన్ని చూపేందుకు పాలకులు టోనీ బ్లెయిర్‌ను తీసుకువచ్చారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇపుడు మన అభివృద్ధిని.. ప్రాజెక్టులను విద్యా సంస్థలను చూపించేందుకు వివిధ దేశాల నాయకులను పిలవాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

మొదటి ముద్ద పాలమూరుకు పెడతా..

కుర్చీలో కూర్చున్న ప్రతి నాయకుడు.. ఆయనను నమ్ముకున్న ప్రజలకు మొదటి ముద్దను పెట్టాలని రేవంత్ పేర్కొన్నారు. తనకు ఏ అవకాశం వచ్చినా.. మొదటి ముద్ద పాలమూరుకు పెడతా అని ధీమా వ్యక్తం చేశారు. ఒకప్పుడు రాష్ట్రంలో ఏ పార్టీ ఉండకూడదని చూసిన వారు.. ఇపుడు వాళ్లకు వాళ్లే కడుపులో కత్తులు పెట్టుకుని.. కౌగిలించుకుంటున్నారని కీలక వ్యాఖ్యలు చేశారు. తాను హరీష్ రావు, సంతోష్ రావు వెనకాల ఉన్నానని ఒకరు, కవిత వెంట ఉన్నానని మరొకరు అంటున్నారని.. ఎవరి వెనకాల తాను ఎందుకు ఉంటా.. అని ప్రశ్నించారు. తాను ప్రజల అభివృద్ధి కోసం ముందు ఉంటానని వివరించారు. ఒకప్పుడు జనతా పార్టీ చాలా ఫేమస్.. కాల గర్భంలో కలిసిపోయిందని గుర్తు చేశారు. ఏ పార్టీ, ఎవరు శాశ్వతం కాదుని హితవు పలికారు. పాపం ఎప్పుడూ ఊరికే పోదని నొక్కిచెప్పారు. ఈ సమావేశంలో సీఎం వెంట మంత్రులు జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరి, ఉమ్మడి జిల్లా ఎమ్మెల్యేలు తదితరులు పాల్గొన్నారు.

## అతడి ద్వారానే సెటిల్‌మెంట్లు చేసిన సంతోష్



నమస్తే హైదరాబాద్ : హైదరాబాద్, సెప్టెంబర్ 03: బీఆర్ఎస్ పార్టీలో తాజాగా చోటు చేసుకున్న పరిణామాల నేపథ్యంలో మెదక్ ఎంపీ రఘునందన్ రావు స్పందించారు. బుధవారం హైదరాబాద్‌లో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. దుబ్బాకకు మీ కుటుంబం చేసిన అన్యాయం గురించి తాను అనేక సార్లు చెప్పానన్నారు. అలాగే దుబ్బాకు హరీష్ రావు వల్లే అన్యాయం జరిగిందని కూడా తాను ఆనాడే చెప్పానని తెలిపారు. బీఆర్ఎస్‌లో తాను ఓడిపోవడానికి కారణం ఏమిటో కూడా బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు గతంలోనే చెప్పానన్నారు. ఒకే విమానంలో సీఎం రేవంత్ రెడ్డి, హరీష్ రావులు ప్రయాణం చేశారని తాను గతంలోనే చెప్పానని పేర్కొన్నారు. అయితే కవిత చెప్పిన దాంట్లో కొత్తదనం ఏమీ కనిపించడం లేదన్నారు.మోకిల్లాలో జరుగుతున్న విల్లా ప్రాజెక్ట్‌పై విచారణ జరిపించాలని ప్రభుత్వాన్ని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు. అలాగే పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, నవీన్ రావులపై వెంటనే ఏసీబీ డీజీతో విచారణ జరిపించాలని కాంగ్రెస్ ప్రభుత్వానికి ఆయన సూచించారు. గతంలో నార్సింగి టాస్క్‌ఫోర్స్ డీసీపీగా సందీప్ రావు చేసిన అరాచకాలు చెప్పాల్సి ఉందేదన్నారు. సంతోష్ రావు వియ్యంకుడి హోదాలో మాత్రమే సందీప్ రావు అనేక అరాచకాలు చేశారని వివరించారు. అతడి ద్వారానే సంతోష్ రావు సెటిల్‌మెంట్లు చేసేవారన్నారు.ఇక సందీప్ రావును కేసుల్లో ఎందుకు చేర్చ లేదంటూ ఆయన సందేహం వ్యక్తం చేశారు. పార్టీలోకి వెళ్లాలా? వద్దా? అని కవిత ఊగిసలాడుతున్నారని అనిపిస్తుందంటూ అభిప్రాయపడ్డారు. ఆ ఎమ్మెల్సీలపై పార్టీలో ఉన్నప్పుడు ఎందుకు మాట్లాడలేదంటూ కవితపై ఎంపీ రఘునందన్ రావు మండిపడ్డారు. అలాగే నగర శివార్లలోని ల్యాండ్ కన్వర్షన్ చేసిన భూముల విషయం సైతం చెప్పాల్సిఉందన్నారు. కాళేశ్వరం విచారణపై రెండేళ్ల సమయం వృథా చేసిందంటూ రేవంత్ రెడ్డిప్రభుత్వంపై మండిపడ్డారు. సంతోష్ రావు ఈ స్థాయిలో ఆస్తులు ఎలా సంపాదించారో కూడా విచారణ జరిపించాలన్నారు. అయితే తాను ఎవరి దయా దాక్షిణ్యాల వల్ల మెదక్ ఎంపీగా గెలవలేదని స్పష్టం చేశారు. ఇది నూటికి నూరు శాతం కరెక్ట్ అని ఆయన పేర్కొన్నారు.

## మేడారం జాతర నిర్వహణపై మంత్రుల సమీక్ష..

నమస్తే హైదరాబాద్ : హైదరాబాద్: సచివాలయంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, మంత్రులు సీతక్క, అడ్లూరు లక్ష్మణ్ కుమార్‌ల ఆధ్వర్యంలో మేడారం జాతర నిర్వహణపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. సమ్మక్క సారలమ్మ పూజారుల సూచనల మేరకు.. మేడారం దేవాలయ ప్రాంగణ నూతన డిజైన్‌ను మంత్రులు పరిశీలించారు. అనంతరం వారు మీడియాతో మాట్లాడారు...దేవాలయ ప్రాంగణ నూతన డిజైన్లో చేయాల్సిన మార్పులపై కొండా సురేఖ అధికారులకు పలు సూచనలు చేశారు. మేడారం నిర్వహణ పనులను సకాలంలో పూర్తి చేసే విధంగా చర్యలు చేపట్టాలని ఆమె సూచించారు. సమ్మక్క సారలమ్మ పూజారులతో చర్చించి వారి అభిప్రాయం మేరకు ఆధునికరణ పనులు చేపట్టాలని తెలిపారు. భక్తుల సందర్శనార్థం అమ్మవారి గద్దెల ఎత్తు పెంచాలని పూజారులు ప్రభుత్వాన్ని కోరినట్లు గుర్తుచేశారు. అలాగే.. సమ్మక్క, సారలమ్మ, పగిడిద్దరాజు, గోవిందరాజుల గద్దెలు ఒకే వరుస క్రమంలో ఉండేలా ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. తద్వారా ఎలాంటి జాప్యం లేకుండా భక్తులు దర్శించుకునేందుకు అనువుగా ఉంటుందని భావించారు.గత జాతర అనుభవాలను దృష్టిలో ఉంచుకొని మరిన్ని ఏర్పాట్లు చేయాలని మంత్రులు సూచించారు. సమ్మక్క సారలమ్మ సేవ కోసం జాతర సమయంలో భక్తులకు సహాయంచేందుకు వాలంటీర్లను నియమించాలని పేర్కొన్నారు. ఆదివాసి సంస్కృతి సాంప్రదాయ బద్ధంగా మేడారం పరిసరాలను తీర్చిదిద్దుతున్నామని చెప్పుకొచ్చారు. మేడారం చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ఈ మహా మేడారం జాతరకు రూ.150 కోట్లు ప్రజా ప్రభుత్వం కేటాయించిందని స్పష్టం చేశారు. అవసరమైతే ఇతర శాఖల సహాయంతో మరిన్ని నిధులు కేటాయిస్తామని మంత్రులు వివరించారు. జాతర నిర్వహణ ఏర్పాట్లు, మేడారం మాస్టర్ ప్లాన్ డిజైన్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి చూయించి అప్రూవల్ తీసుకుంటామని మంత్రులు చెప్పారు. ముఖ్యమంత్రి సలహాలు సూచనల మేరకు

2లో



## బీఆర్ఎస్ పార్టీకి, ఎమ్మెల్సీ పదవికీ కవిత రాజీనామా..



నమస్తే హైదరాబాద్ : హైదరాబాద్, సెప్టెంబర్ 03: బీఆర్ఎస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి, ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేస్తున్నట్లు కల్వకుంట్ల కవిత ప్రకటించారు. పార్టీ అధినేత కేసీఆర్ తనపై సస్పెన్షన్ వేటు వేయడంతో.. తన నిజాయితీని నిరూపించుకునేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆమె వివరించారు. బుధవారం హైదరాబాద్‌లోని తెలంగాణ జాగృతి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో కవిత మాట్లాడారు. తన ఆత్మాభిమానం కాపాడుకునేందుకు తాను ఈ పదవికి, పార్టీకి రాజీనామా చేసినట్లు తెలిపారు. తాను చేసిన వ్యాఖ్యల వల్ల ఏదో జరిగిపోయినట్లు దుష్టచతుష్టయం ఏదో ప్రచారం చేస్తుందంటూ కవిత మండిపడ్డారు. తన విషయంలో రెండు గ్యాంగులు జరగనిది జరిగినట్లుగా ప్రచారం చేశారని మండిపడ్డారు. కేసీఆర్ వద్దకు వెళ్లితే.. తనను గన్‌మెన్లు అడ్డుకున్నట్లు రాయించారన్నారు.ఆరడుగు బుల్లెట్ ఈ రోజు తనను గాయపరిచిందన్నారు. సంతోష్ రావు..

2లో

## యమునా నది ఉధృతి.

న్యూఢిల్లీ: భారీ వర్షాలకు రాజధాని నగరం ఢిల్లీ విలవిల్లాడుతోంది. యమునా నది ప్రమాద స్థాయిని దాటి ప్రవహిస్తుండటంతో జనావాసాలు పలు చోట్ల నీటమునిగాయి. లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి. వీధులు వాగులను, మార్కెట్ ప్రాంతాలు మడుగులను తలపిస్తున్నాయి. మంజూ కా తిలా నుంచి మదన్‌పూర్ ఖాదర్, బదర్‌పూర్‌లోని పలు కుటుంబాలు తాత్కాలిక శిబారాలలో తలదాచుకుంటున్నాయి.యమునా నది బుధవారం మధ్యాహ్నం ఒంటిగంట ప్రాంతానికి 207 మీటర్ల వద్ద ప్రవహిస్తోంది. దీంతో లోతట్టు ప్రాంతాల్లోని ప్రజలను అధికారులు ఖాళీ చేయిస్తున్నారు. ఓల్డ్ రైల్వే బ్రిడ్జి

2లో

## మేడారం మహా జాతర నిర్వహణపై మంత్రుల సమీక్ష..

మాస్టర్ ప్లాన్‌పై ముందుకు వెళ్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. మేడారం అభివృద్ధి ప్రతి దశలో పూజారులను భాగస్వామ్యం చేస్తామని చెప్పుకొచ్చారు. సమ్మక్క సారలమ్మల త్యాగాన్ని, ఔన్నత్యాన్ని మరింత చాటి చెప్పే విధంగా మేడారం ఆలయ ప్రాంగణాన్ని సిద్ధం చేస్తామని మంత్రులు ధీమా వ్యక్తం చేశారు.

## బీఆర్ఎస్ పార్టీకి, ఎమ్మెల్సీ పదవికీ కవిత రాజీనామా..

చేసిన పనులతో కేటీఆర్‌కు చెడ్డ పేరు వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. హరీష్, సంతోష్ మూతాలు.. బీజేపీ, కాంగ్రెస్ పార్టీలతో కుమ్మక్కయ్యాయన్నారు. హరీష్ రావును పక్కన పెట్టుకుని.. నిజాలు మాట్లాడిన తనను బయటకు పంపాంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.

## యమునా నది ఉధృతి.

మూసేశారు. నిత్యం రద్దీగా ఉండే 'మంజూ కా తిలా' మార్కెట్‌లోకి వరద నీరు చొచ్చుకురావడంతో ఒక్కసారిగా మూగవోయింది. దుకాణాలు ఖాళీ చేయడం, చేతికి అందిక వస్తువులతో నీటి నుంచి దుకాణదారులు బయటపడటం వంటివి కనిపించాయి. వరద నీరు తగ్గుముఖం పడితే కానీ ఏమేరకు నష్టం జరిగిందో అంచనా వేయలేమని దుకాణదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇలా జరగడం 2023 తర్వాత ఇది రెండోసారని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని మార్కెట్ ఏరియా నివాసి థాపా కోరారు. వరదనీటికి అతి సమీపంలో వేలాడుతున్న ఎలక్ట్రిక్ వైర్ల వల్ల ప్రమాదం పొంచి ఉంటుందన్నారు.మదన్‌పూర్ ఖాదర్ ప్రాంతంలో తమ జుగ్గీలను కోల్పోయిన కుటుంబాలు రోడ్లపైన పాత ప్లాస్టిక్ షీట్ల కింద నివసిస్తున్నారు. తమ వస్తువులన్నీ లోపలే ఉన్నాయని, ఏవీ బయటకు తెచ్చుకోలేదని, ముఖ్యంగా మహిళలు టాయిలెట్ సౌకర్యం కూడా లేక ఇక్కట్లు పడుతున్నాయని ఆ ప్రాంతవాసి ఒకరు తెలిపారు. పెరుగుతున్న నీటిమట్టంతో వీధికుక్కలు సైతం పాడుబడిన ఇళ్ల మెట్లపై కనిపిస్తున్నాయి. కొందరు ఆహారం, వంటపాత్రలు లేక కేవలం బిస్కట్లు, రొట్టెలపై ఆధారపడుతుండగా, పలువురు రోడ్లపై ఏర్పాట్లు చేసుకున్న చిన్నచిన్న టెంట్లలో తలదాచుకుంటారు. కార్లు, మోటారుసైకిళ్లు నీటమునగగా, మరికొందరు తమ ఇళ్లు నీటమునిగిపోతున్నా నిస్సహాయులుగా ఉండిపోతున్నారు. యమునా బజార్, బదర్‌పూర్‌లోనూ వరదనీటిలో పలు ఇళ్లు చిక్కుకున్నాయి. ఇంటి పైకప్పులు మాత్రమే కనిపిస్తున్నాయి.

## వెహికల్ చెకింగ్ నిర్వహించిన పోచారం పోలీసులు

**ఘట్కేసర్ (నమస్తే హైదరాబాద్) :**మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ మండల్ పోచారం మున్సిపల్ పరిధిలోని చౌదర్ గూడా చౌరస్తా వద్ద పోచారం ఐటీ కారిడార్ ఎస్హెచ్ఓ రాజు ఆదేశానుసారం ఎస్సై కృష్ణయ్య వెహికల్ చెకింగ్ నిర్వహించడం జరిగింది.
కృష్ణయ్య మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ కంపల్సరిగా ధరించాలని, బండి పేపర్లు తమ వద్ద మొబైల్ లో గాని పేపర్ రూపంలో గాని ఉండేలా చూసుకోవాలని అన్నారు.
ఈ కార్యక్రమంలో పోచారం పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## భవిష్యత్తుకు భరోసానిద్దాం పోస్టర్ ఆవిష్కరణ లో పాల్గొన్న పి రాజేష్



**ఘట్కేసర్ సెప్టెంబర్ 3 (నమస్తే హైదరాబాద్)**మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలోని బాలికల ఉన్నత పాఠశాలలో స్ఫూర్తి ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో శాస్త్రీయ ఆలోచనతో సామాజిక మార్పు కోసం మనం కార్యక్రమంలో భాగంగా పర్యావరణాన్ని పదిలంగా పరుద్దాం భవిష్యత్తుకు భరోసాని పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఘట్కేసర్ మున్సిపాలిటీ కమిషనర్ పి రాజేష్ పాల్గొన్నారు.
రాజేష్ మాట్లాడుతూ సామాజిక శ్రేయస్సు కోసం పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి ఒక్కరు ప్లాస్టిక్ నివారణకు కృషి చేయాలని, ప్రతి పౌరుడు బాధ్యతగా ప్రతిజ్ఞ తీసుకునీ తాను ప్లాస్టిక్ వాడనప్పుడు ప్లాస్టిక్ రహిత మున్సిపాలిటీ సాధ్యమవుతుందని అన్నారు.స్ఫూర్తి ఆర్గనైజేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు కుంటోల్ల యాదగిరి మాట్లాడుతూ సమిష్టి బాధ్యతతో పర్యావరణాన్ని కాపాడుకున్నప్పుడే భవిష్యత్తు భరోసా ఇవ్వగలమని, ప్లాస్టిక్ ఎంతో ప్రమాదకరమైందని గుర్తు చేశారు. కమిషనర్ చేతుల మీదుగా పోస్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ మేనేజర్ సతీష్, సానిటరీ ఇన్స్పెక్టర్ వేణుగోపాల్ రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విజయలక్ష్మి, స్ఫూర్తి ఆర్గనైజేషన్ ప్రాధాన్య కార్యదర్శి కంది సత్యనారాయణ, స్ఫూర్తి ఆర్గనైజేషన్ మెంబర్స్, మున్సిపాలిటీ సిబ్బంది, విద్యార్థులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గణేష్ నవరాత్రి ఉత్సవాలు

## అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న బబ్బూరి శ్రీకాంత్ గౌడ్ దంపతులు.







**దేవరుప్పల, సెప్టెంబర్ 3 (నమస్తే హైదరాబాద్):** జనగామ జిల్లా, దేవరుప్పుల మండలం, పెద్దమడుర్ గ్రామంలో శ్రీ మల్లికార్జున గజాణన మండలి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బుధవారం ప్రత్యేక పూజలు మరియు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిఆర్ఎస్ జిల్లా నాయకులు, కమిటీ శాశ్వత విగ్రహ దాత బబ్బూరి శ్రీకాంత్ గౌడ్ దంపతులుహాజరయ్యారు.మొదట గణపతి ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని



ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ గణనాధుడి కృపతో ప్రతి సంవత్సరం జరుగుతున్న ఉత్సవాలు సామాజిక ఐక్యతకు, భక్తి భావనలకు ప్రతీకఅని ఇలాంటి కార్యక్రమంలో బాగస్వామ్యులు అవ్వడం ఆనందంగా ఉంది. అన్నదానం అన్నది అత్యుత్తమ దానం. భక్తుల సేవలో యువత ముందుకు రావడం అభినందనీయం అని తెలిపారు.ఈ కార్యక్రమంలో గణేష్ ఉత్సవ నిర్వాహకులు, కమిటీ సభ్యులు ముఖ్య అతిథిగా విచ్చేసిన శ్రీకాంత్ దంపతులను శాలువాతో మర్యాదపూర్వకంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, మల్లికార్జున గజాణన మండలి సభ్యులు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## అనురాగ్ యూనివర్సిటీ లో ఫౌండేషన్ ఆఫ్ క్రిప్టోగ్రఫీ అండ్ సెక్యూర్ కమ్యూనికేషన్ సిస్టమ్స్



**పోచారం సెప్టెంబర్ 3 (నమస్తే హైదరాబాద్)** మేడ్చల్ జిల్లా, ఘాట్ కేసర్ మండల్, పోచారం మున్సిపల్ పరిధిలోని అనురాగ్ యూనివర్సిటీ లో సైబర్ సెక్యూరిటీ విభాగం ఆధ్వర్యంలో ఇండియన్ సొసైటీ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్ (ఐ ఎస్ టీ ఈ) సహకారం తో ఫౌండేషన్స్ ఆఫ్ క్రిప్టోగ్రఫీ అండ్ సెక్యూర్ కనెక్షన్ సిస్టమ్స్ వర్క్ షాప్ ను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ప్రోగ్రాం కోఆర్డినేటర్ గా ప్రొఫెసర్ వై వి రెడ్డి వ్యవహరించగా, తాకటి కోఆర్డినేటర్ గా డాక్టర్ కె నాగమణి ముందుండి మార్గనిర్దేశం చేశారు. ముఖ్య అతిథిగా సుత్తోజు గిరిజ రాణి ( స్కిల్ ట్రైనర్, ఎన్ జి ఐ టి) పాల్గొని విద్యార్థులకు క్విప్టోగ్రఫీ పునాదులు డిజిటల్ సెక్యూరిటీ ఎన్క్రిప్షన్ విధానాలు అలాగే సురక్షిత కమ్యూనికేషన్ వ్యవస్థల ప్రాముఖ్యతపై విస్తృతమైన అవగాహన కల్పించారు. ప్రస్తుత డిజిటల్ యుగంలో సైబర్ సెక్యూరిటీ అత్యంత ప్రాధాన్యం పొందిందని, సురక్షిత కమ్యూనికేషన్ అనేది వ్యక్తిగత వాణిజ్య జాతీయస్థాయిలోనూ కీలక పాత్ర పోషిస్తుందన్నారు, విద్యార్థులు ఈ రంగంలో అవగాహన పెంపొందించుకోవడం ద్వారా భవిష్యత్తులో మంచి అవకాశాలు పొందవచ్చని అని అన్నారు.
ఈ వర్క్ షాప్ లో 200 పైగా విద్యార్థులు పాల్గొని ప్రాక్టికల్ నాలెడ్జ్ సంపాదించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు సైబర్ సెక్యూరిటీ రంగంలో తమ జ్ఞానాన్ని పెంపొందించుకొని, భవిష్యత్తులో పరిశోధనలు, ప్రాజెక్టు ఉపయోగపడే విలువైన అనుభవాన్ని పొందారు. కార్యక్రమాన్ని సమన్వయం చేసిన స్టూడెంట్ కోఆర్డినేటర్లు కే వరుణ్ రాజ్, బి దుర్గాప్రసాద్, యూనివర్సిటీ బృందానికి ప్రత్యేకతలు తెలిపారు.

## సీసీ రోడ్లకు ఎమ్మెల్యే గాంధీ శంకుస్థాపనలు

**నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి** : ప్రజల సంక్షేమం, అభివృద్ధికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు.బుధవారం కొండాపూర్, గచ్చిబౌలి డివిజన్ లలో హొనూతనంగా చేపట్టబోయే సీసీ రోడ్ల నిర్మాణం పనులకు, బీటీ రోడ్ల నిర్మాణం పనులకు కార్పొరేటర్లు హమీద్ పటేల్, గంగాధర్ రెడ్డి తో కలిసి పీఏసీ చైర్మన్ అరెకపూడి గాంధీ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు.కొండాపూర్ డివిజన్ పరిధిలోనిహొ రాఘవేంద్ర కాలనీ %దీ% బ్లాక్, రాజరాజేశ్వరి నగర్, ఓయూ కాలనీ, కొల్లా లక్జరియా విల్లాస్ నుండి హ్యుందయ్ షోరూమ్ హొవరకు హొరూ. 2 కోట్ల 50 లక్షలతో, గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని గోపన్ పల్లి డైమండ్ హైట్స్, టి ఎన్ జి ఓస్ హొకాలనీ, నానక్ రామ్ గూడ , జిపిఆర్ఏ క్వార్టర్స్ సమీపంలోని గమన్ హాస్పిటల్ ఎదురు నుండి శిల నిలయం వరకు హొరూ. 1 కోటి 56 లక్షలతో శంకుస్థాపనలు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజల సంక్షేమం, నియోజకవర్గంలోని కాలనీల అభివృద్ధే ధ్యేయంగా ప్రజల సౌకర్యార్థం పనులు చేపడుతున్నామని అన్నారు.గతంలో సీఎం రేవంత్ రెడ్డి రూ. 1650 కోట్ల నిధులు మంజూరు చేయడం జరిగిందని, మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని తెలిపారు. ప్రజల సంక్షేమం, అభివృద్ధికి ప్రభుత్వం చిత్తశు



ద్ధితో పనిచేస్తుందని అన్నారు. సీసీ రోడ్ల వంటి అభివృద్ధి పనులను నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని అధికారులకు,కాంట్రాక్టర్ లకు ఎమ్మెల్యే గాంధీ సూచించారు.ఈ కార్యక్రమంలో కొండాపూర్, గచ్చిబౌలి డివిజన్ల నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు, కాలనీల అసోసియేషన్ సభ్యులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రానున్న 24 గంటల్లో కుండపోత వాన.. ఎల్లో అలర్ట్ హెచ్చరికలు జారీ!

విశాఖపట్నం, సెప్టెంబర్ 3: వాయువ్య బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం తీవ్ర అల్పపీడనంగా బలపడిందని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. ఇది రానున్న 24 గంటల్లో పశ్చిమ వాయవ్య దిశగా ఒడిశా వైపు కదులుతుందని పేర్కొంది. బికనేర్ నుంచి అల్పపీడనం వరకు రుతుపవన ద్రోణి విస్తరించి ఉంది. దీని ప్రభావంతో శ్రీకాకుళం, మన్యం, అల్లూరి జిల్లాల్లో అక్కడక్కడ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అంచనా వేసింది. ఈ క్రమంలో రాష్ట్రంలోని పలు జిల్లాలకు వాతావరణ కేంద్రం ఎల్లో అలర్ట్ జారీ చేసింది. రాగల 24 గంటల్లో ఉత్తర కోస్తాలో పలు చోట్ల భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. దక్షిణ కోస్తాలో మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది. గంటకు 35 నుంచి 45 కిలోమీటర్లు వేగంతో ఈదురు గాలులు వీస్తాయని హెచ్చరించింది. ఈ మేరకు జగన్నాథ కుమార్, విశాఖ తుఫాను కేంద్రాలు హెచ్చరికలు జారీ చేశాయి.

# గణేశుని మండపం వద్ద అన్నదానం కార్యక్రమం





**ధర్మసాగర్ సెప్టెంబర్ 3 నమస్తే హైదరాబాద్** హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం దేవునూరు గ్రామంలో విగ్నేశ్వరుడి మండపం వద్ద అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ప్రజలు యువకులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని స్వామివారిని దర్శించుకొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు వారిపై ఆ స్వామివారి కృప ఉండాలని అలాగే ప్రజలందరూ సుఖ సంతోషాలతో అష్ట ఐశ్వర్యాలతో ఉండాలని ఆ విఘ్నేశ్వరుని కమిటీ సభ్యులు కోరుకున్నారు ఈ కార్యక్రమంలో మిరాల సదానందం మిరాల రాజు నిరంజన్ బషీర్ రమేష్ రవి లింగం రవీందర్ పాషా తిరుపతి సందీప్ రమేష్ ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది

# వీరయ్య కుటుంబ సభ్యులకు కింటబియ్యం అందజేసిన టెన్త్ క్లాస్ విద్యార్థులు

**దేవరుప్పుల( నమస్తే హైదరాబాద్):** దేవరుప్పుల మండల కేంద్రానికి చెందిన హమాలి సంఘం చిట్టబోయిన వీరయ్య గత వారం క్రితం మృతి చెందగా తన కూతురు పల్లవి 2018-2019 టెన్త్ క్లాస్ బ్యాచ్ విద్యార్థులు బోయిని నవీన్, జి నవీన్, అజయ్, శివ, పి శివ, శ్రీధర్, మనీషా, చిన్నారి, సుప్రియ, అఖిల్, ఉమా, సంధ్య ,కిరణ్మయి. వైష్ణవి, అనూష, అంజలి, టెన్త్ క్లాస్ విద్యార్థులు వీరంతా కలిసి కింట బియ్యం వారి చేతుల మీదుగా ఆ కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ చిట్టబోయిన వీరయ్య మృతి చెందడం బాధాకరమని విషమని అన్నారు. మా టెన్త్ క్లాస్ బ్యాచ్ విద్యార్థులు అందరం కలిసి ఆ కుటుంబానికి కింటబియ్యం అందజేయడం జరిగిందని అన్నారు.



# శేరిలింగంపల్లి మండల్ రికగ్నైజ్డ్ ప్రైవేట్ స్కూల్స్ ఘనంగా సిల్వర్ జూబ్లీ వేడుకలుపాల్గొన్న కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్

**నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి** : శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని హైటెక్స్ సరస్వతి ఆవధాన పీఠం ఆవరణలో శేరిలింగంపల్లి మండల్ రికగ్నైజ్డ్ ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన సిల్వర్ జూబ్లీ కార్యక్రమంలో శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ హొముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. ఉపాధ్యాయ వృత్తి మహా అద్భుతమైనదని ఎంతో అదృష్టం ఉంటేనే ఆ వృత్తి పొందడం సాధ్యమని ఉపాధ్యాయ వృత్తిలోని వారందరూ భగవత్ స్వరూపులని విద్య లేనివాడు వింత పశువు అని పెద్దలు చెప్పినట్లుగా ఆ విద్యను బోధించి జ్ఞానవంతులుగా తీర్చిదిద్దే ఉపాధ్యాయులకు మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలియజేస్తూ వారందరికీ వినాయక చవితి పర్వదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఈ సిల్వర్ జూబ్లీ వేడుకలకు ఆహ్వానించడం అదృష్టంగా భావిస్తూ ఈ అవకాశాన్ని కల్పించిన ప్రతిఒక్కరికి పేరుపేరునా మనస్ఫూర్తిగా నమస్కారాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మశ్రీ నాగఫణి శర్మ , టీపీసీసీ జనరల్ సెక్రటరీ జగదీశ్వర్ గౌడ్ , స్టేట్ కమిషన్ ప్రొటెక్షన్ అఫ్ చైల్డ్ రైట్స్ సీత దయాకర్ రెడ్డి , డీసీపి ఉమెన్ %డ% చైల్డ్ సేఫ్టీ వింగ్ సృజన కర్ణం , హైదరాబాద్ రీజినల్ జాయింట్ డైరెక్టర్ విజయలక్ష్మి, డిఈఓ రంగారెడ్డి జిల్లా సుశీంద్ర రావు ,ఎంఈఓ వెంకటయ్య , హొబిజ్జం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ వెంకటేశ్వర్ రెడ్డి , టీఆర్ఎస్ఎంఎ



స్టేట్ ప్రెసిడెంట్ ఎస్ఎన్ రెడ్డి , టీఆర్ఎస్ఎంఎ జనరల్ సెక్రటరీ అనిల్ కుమార్ , టీఆర్ఎస్ఎంఎ స్టేట్ ట్రెజరర్ శ్రీకాంత్ రెడ్డి , శేరిలింగంపల్లి మండల్ రికగ్నైజడ్ ప్రైవేట్ స్కూల్ కరస్పాండెంట్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఏ ఆర్ పవన్ కుమార్, జనరల్ సెక్రెటరీ త్రిమూర్తులు, ట్రెజరర్ శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్,డివిజన్ లో గణేష్ నవరాత్రి ఉత్సవాలలో పాల్గొన్న పరమేశ్వర్ రెడ్డి



**ఉప్పల్, సెప్టెంబర్ 3 ( నమస్తే హైదరాబాద్):** గణేష్ నవ రాత్రుల సందర్భంగా ఉప్పల్,డివిజన్లో ఏర్పాటు చేసినా గణనాథుని దర్శించుకొని ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...
విఘ్నాలను తొలగించే ఆ విగ్నేశ్వరుడీ ఆశీస్సులతో ఉప్పల్ నియోజకవర్గం ప్రజలందరూ ఆయు ఆరోగ్యాలు మరియు సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని వారు కోరుకున్నట్లు తెలపడం జరిగింది.



ఉప్పల్ డివిజన్ లో ఉప్పల్ గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో, ఉప్పల్ గాంధీ విగ్రహం వద్ద
మాల్ మైసమ్మ ఫ్రెండ్స్ భారత్ నగర్ లో ఏర్పాటు చేసిన మండపాని సందర్శించి ఉత్సవ కమిటీ సభ్యులతో కలిసి ప్రత్యక పూజలు పరమేశ్వర్ రెడ్డి నిర్వహించి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.
ఈ కార్యక్రమంలోవినాయక మండప సభ్యులు పాల్గొన్నారు.

# శ్రీ నల్ల పోచమ్మ ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నప్రసాద కార్యక్రమంలో పాల్గొన్న రామంతపూర్ డివిజన్ బీజేపీ అధ్యక్షులు వంగాల సంతోష్ గుప్తా

**ఉప్పల్, సెప్టెంబర్ 3 ( నమస్తే హైదరాబాద్ ):** శ్రీ వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా బుధవారం రామంతపూర్, నెహ్రూ నగర్ లో శ్రీ నల్ల పోచమ్మ ఫ్రెండ్స్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నప్రసాద కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.రామంతపూర్ డివిజన్ అధ్యక్షులు వంగాల సంతోష్ గుప్తా ని కమిటీ వారు ఘనంగా సన్మానించి, గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు వల్లపు జగన్ యాదవ్, మాణిక్యం, లింగం, పిల్లి శ్రీనివాస్ యాదవ్, సంతోష్ కుమార్,తమ్మలి రవి, మసిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, బొడ్డుపల్లి శీను కమిటీ సభ్యులు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.



# టీచర్ మల్లికార్జున్ ను ఘనంగా సన్మానించిన పూర్వ విద్యార్థులు



**దేవరుప్పుల సెప్టెంబర్ 3 (నమస్తే హైదరాబాద్):** దేవరుప్పుల మండల కేంద్రానికి చెందిన2003-2004- టెన్త్ క్లాస్ మెంట్ విద్యార్థులు లింగాల గణపురం టీచర్ మల్లికార్జున్ రిటైర్మెంట్ ఆయన సందర్భంగా పూర్వ విద్యార్థులు శాలువతో ఘనంగా సన్మానం నిర్వహించారు .ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ మాకు చదువు చెప్పిన గురువు మల్లికార్జున్ సార్ రిటైర్మెంట్ అయినందుకు చాలా బాధాకర విషయం అని అన్నారు. మల్లికార్జున సార్ తో ఓనమాలు నేర్చుకొని విద్యార్థులమంతా ఒక స్థాయికి వచ్చామని ఆ గురువును ఎప్పటికీ మర్చిపోలేమని అన్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో సూక్ష్మ, చిన్న మరియు మధ్య తరహా పరిశ్రమల నైపుణ్యాలపై అవగాహనా కార్యక్రమం



**ఉప్పల్, సెప్టెంబర్ 3 ( నమస్తే హైదరాబాద్ ):** ఉప్పల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కళాశాల మహిళా సాధికారతా విభాగం, వ్యవస్థాపక నైపుణ్యాభివృద్ధి కేంద్రం విభాగాల ఆధ్వర్యంలో సూక్ష్మ చిన్న మధ్య తరహా పరిశ్రమలు నైపుణ్యాలపై అవగాహన కార్యక్రమం జరిగింది. సభాధ్యక్షులు డా.కె.విజయ్ కుమార్ మాట్లాడుతూ ఎంఎస్ఎంఇ కోర్సులతో మహిళా పారిశ్రామికవేత్తలుగా ఎదగవచ్చని పేర్కొన్నారు. ముఖ్య అతిథి ఎంఎస్ఎంఇ కన్సల్టెంట్ సిహెచ్. వెంకట్ విద్యార్థులను వివిధ కోర్సులలో చేరి పూర్తి చేసుకోవాలని కోరారు. వివిధ శిక్షణలు, ఋణ సదుపాయాలు, ప్రసార నైపుణ్యాలు, వ్యవస్థాపక నైపుణ్యాలు, సబ్బుల తయారీ, జౌళీ ఉత్పత్తుల తాయరీ మొదలైన కోర్సులు కలవని తెలిపారు. మహిళా సాధికారతా విభాగం సమన్వయ కర్త డా.ఎన్ రాజశ్రీ, సభ్యులు డా.ఎస్ యమునారాణి, కె.గీత, ఎల్ అనూష, వ్యవస్థాపకతా నైపుణ్యాభివృద్ధి కేంద్రం సమన్వయ కర్త డా.సిహెచ్ సత్యనారాయణ, సభ్యులు, వైస్ ప్రిన్సిపాల్ డా.ఎ.రవిప్రసాద్, డా.జి.తిరుపతయ్య, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కరుణాపురంలో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం



**ధర్మసాగర్ (నమస్తే హైదరాబాద్):** ధర్మసాగర్ మండలం కరుణాపురం భవన నిర్మాణ రంగ కార్మిక సంఘం సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గిన్నారపు మహేందర్, రాష్ట్ర అధ్యక్షులు దారిపల్లి చంద్రం, జిల్లా అధ్యక్షులు ఎం.డి. సాధిక్, జిల్లా ఉపాధ్యక్షులు రేణుమల్ల శ్యామ్, ఏ. అఖిల్, బి. మనోజ్ తదితరులు పాల్గొన్నారు.
సభలో కార్మిక సంఘం ప్రతినిధులు తమ సమస్యలను ప్రభుత్వానికి ప్రతిపాదించారు. స్పందిస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకట్ స్వామి నాలుగు ప్రధాన సంక్షేమ పథకాలలో పెంపు, ప్రమాద బీమా ?6,00,000 నుండి ?10,00,000కి, సాధారణ మరణ బీమా ?1,30,000 నుండి ?2,30,000కి, శాశ్వత ఆంగ-వైకల్యం కలిగిన వారికి ?2,00,000 నుండి ?5,00,000 వరకు, పార్షియల్ అంగవైకల్యం ఉన్న వారికి ?2,00,000 నుండి ?3,00,000 వరకు పెంపు అమలు చేయడాన్ని ప్రకటించారు.కార్మిక సంఘం ప్రతినిధులు శాశ్వత కార్డు, ?5,000 పెన్షన్ సౌకర్యం, ?1,00,000 లోన్ సౌకర్యం కోసం ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ముఖ్యమంత్రి చిత్ర పటానికి పాలాభిషేకం నిర్వహించబడింది. సభలో పాల్గొన్నులు పేర్కొన్నట్లుగా, ఈ చర్యలు భవన నిర్మాణ రంగం కార్మికులకు సంక్షేమ పరంగా గణనీయమైన మార్పులు తీసుకొచ్చాయి.ఈ చర్యలు భవన నిర్మాణ రంగం కార్మికులకు సంక్షేమ పరంగా గణనీయమైన మార్పులు తీసుకొచ్చాయి.

# లంబోదరుడికి ఎమ్మెల్యే గాంధీ ఘనంగా పూజలు



**నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి హౌ:** హౌ వినాయక చవితి నవరాత్రి వేడుకల్లో భాగంగా బుధవారం శేరిలింగంపల్లిలోని హౌపలు డివిజన్ లలో హౌమాదాపూర్ డివిజన్ పరిధిలోని గోకుల్ ప్లాట్స్,కొండాపూర్ డివిజన్ పరిధిలోని హౌరాఘవేంద్ర కాలనీలో కార్పొరేటర్ హమీద్ పటేల్ తో కలిసి ,గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని హౌడైమండ్ హైట్స్ లో కాలనీ అసోసియేషన్ సభ్యులు,కాలనీ వాసులు హౌఏర్పాటు చేసిన గణేష్ మండపాలలో హౌఎమ్మెల్యే గాంధీ కాలనీ వాసులతో హౌకలిసి హౌప్రత్యేక పూజలు హౌనిర్వహించారు.

# కాప్రా చెరువు వద్ద నిమజ్జనం కార్యక్రమంలో పాల్గొన్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

– ఎమ్మెల్యేను సన్మానించిన కాప్రా కన్వీనర్ రేగళ్ల సతీష్ రెడ్డి,





**ఉప్పల్ , సెప్టెంబర్ 3 ( నమస్తే హైదరాబాద్ ):** భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి(మూడవ సారి) కాప్రా కన్వీనర్ రేగళ్ల సతీష్ రెడ్డి ఆహ్వానం మేరకు కాప్రా చెరువు వద్దకు విచ్చేసిన ఉప్పల్ నియోజకవర్గం ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి కి వారు శాలువతో సన్మానం చేశారు. అనంతరం ఎమ్మెల్యే కాప్రా చెరువు వద్ద వివిధ ప్రభుత్వ శాఖల వారిని కలిసి కాప్రా చెరువు వద్ద అన్ని ఏర్పాట్ల గురించి వారితో చర్చించారు. ఎమ్మెల్యే కాప్రా చెరువు వద్ద ఉన్నటువంటి పాంటులో వినాయకుని నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు , కాప్రా డివిజన్ భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి సభ్యులు పీసరి మల్లారెడ్డి, శ్రీరాములు, నాగరాజు గుప్తా, శివరామకృష్ణ,పవన్, సరిత, భానుమతి,అమిత్ ,సురేష్ నాయక్, జై నీ రాజేశ్వర్ గుప్తా,బిక్షపతి గౌడ్, రోషన్, సరిత, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

# విఘ్నేశ్వరుడికి ఎమ్మెల్యే పల్లా ప్రత్యేక పూజలు

## –ఆలయ అభివృద్ధికి 1 లక్ష రూ. విరాళం



**జనగామ, సెప్టెంబర్ 3 (నమస్తే హైదరాబాద్ ):** జనగామ పట్టణ కేంద్రంలోని శ్రీ విఘ్నేశ్వర ఆలయంలో బుధవారం ఎమ్మెల్యే డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భక్తులందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ప్రార్థించారు. గత సంవత్సరం ఆలయంలో ఉన్న చిన్న చిన్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చానని గుర్తుచేశారు. ఆ క్రమంలో ఆలయ అభివృద్ధి కోసం వెంటనే షెడ్ నిర్మాణానికి అభివృద్ధి నిమిత్తం ఎమ్మెల్యే గారు లక్ష రూపాయలు అందజేశారు.అనంతరం ఆలయ పరిసరాలను పరిశీలించిన ఎమ్మెల్యే భక్తులు సౌకర్యవంతంగా ఉండేలా అన్ని రకాల సదుపాయాలు కల్పించే దిశగా కృషి చేస్తానని భరోసా ఇచ్చారు.

# ఉప్పల్ భగవత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా వినాయక నవరాత్రి ఉత్సవాలు

## – పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి రాజిరెడ్డి, అధికారులు





**ఉప్పల్, సెప్టెంబర్ 3 ( నమస్తే హైదరాబాద్ ):** ఉప్పల్ భగాయత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హెచ్ఎండిఏ లేఔట్ కమ్యూనిటీ హాల్ ప్రాంగణంలో గణపతి నవరాత్రుల ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి.గణేష్ నవరాత్రుల ఉత్సవాల సందర్భంగా ఉప్పల్ భగాయత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉప్పల్ భగాయత్ హెచ్ఎండిఏ లేఔట్ కమ్యూనిటీ కమ్యూనిటీ ప్రాంగణంలో ఏర్పాటుచేసిన వినాయకుని మండపం వద్ద ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. బుధవారం ప్రత్యేక పూజ కార్యక్రమం లో ఉప్పల్ నియోజకవర్గ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి, ఉప్పల్ ట్రాఫిక్ సిఐ నాగరాజు , సిఐ నాయక్ , వాటర్ వర్క్స్ జిఎం సంతోష్ కుమార్, డీజీఎం రజనీకాంత్ రెడ్డి , మేనేజర్ సత్యనారాయణ, బిఆర్ఎస్ పార్టీ, కాంగ్రెస్ పార్టీ నాయకులు గణేష్ మండపం స్వామి వారిని దర్శించుకున్నారు. అనంతరం మేకల వెంకట్రామిరెడ్డి (రాజ్యలక్ష్మి థియేటర్) వారి ఆధ్వర్యంలో నిర్వహించిన మహా అన్నప్రసాద కార్యక్రమంలో పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఉప్పల్ భగాయత్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, కాలనీవాసులు, మహిళలు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# బిఎస్పీ రాష్ట్ర అధ్యక్షుని కలిసిన నాయకులు..



**కాజీపేట సెప్టెంబర్ 3 నమస్తే హైదరాబాద్** బహుజన సమాజ్ పార్టీ నూతన రాష్ట్ర అధ్యక్షులుగా నియమితులైన ఇబ్రమ్ శేఖర్ ఇటీవల పదవి బాధ్యతలు స్వీకరించగా హైదరాబాద్ నందు రాష్ట్ర కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన ఈసీ మీటింగ్ నందు వరంగల్ జిల్లా బహుజన సమాజ్ పార్టీ అధ్యక్షులు బస్కే నాగరాజ్ పాల్గొని మీటింగ్ అనంతరం నూతన రాష్ట్ర అధ్యక్షులను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛ మందింతి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు, ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జ్ జన్ను అనిల్ కుమార్, జన్ను మనోహర్ తదితరులు పాల్గొన్నారు

# వినాయక మండపాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి





**ఉప్పల్, సెప్టెంబర్ 3 ( నమస్తే హైదరాబాద్ ):** నాచారం డివిజన్లోని గణేష్ మండపాలను ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాఘవేంద్ర నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ వారి వినాయకుడు
అన్నపూర్ణ కాలనీ పార్కులో ఏర్పాటు చేసిన వినాయకుడు, న్యూ రాఘవేంద్ర నగర్ లో ఏర్పాటు చేసిన విగ్నేశ్వరుని, ఎర్రకుంట లోని చైతన్య యూత్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయకుడిని, భవాని నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఏర్పాటు చేసిన మండపం, స్నేహపురి వెల్ఫేర్ అసోసియేషన్ ఏర్పాటు చేసిన గణేష్ మండపాలను దర్శించి ప్రత్యేక పూజలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు సాయిజెన్ తదితరులు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఉపసర్పంచ్ సద్దాంహుస్సేన్



**వేలేరు సెప్టెంబర్ 3(నమస్తే హైదరాబాద్)** వేలేరు గ్రామానికి తూముల వెంకన్న గారి సతీమణి తూముల కవితమృతి చెందగా విషయం తెలుసుకున్న వేలేరు మండల మాజీ ఉప సర్పంచ్ సద్దాం హుస్సేన్ భౌతిక కాయానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి కుటుంబానికి అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో గొల్లకృష్ణం పల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు కన్నెబోయిన సంపత్, అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు అక్కల ప్రశాంత్, యువజన నాయకులు కూరపాటి అజయ్, సలీం మాలిక్, కార్తీక్, రాకేష్, గ్రామ పెద్దలు కుల సంఘ పెద్దలు తదితరులు ఈ పరామర్శలో పాల్గొనడం జరిగింది

# చత్రపతి శివాజీ యూత్ ఆధ్వర్యంలో 18వ వార్షికోత్సవం

**నమస్తే హైదరాబాద్ ):**నల్లగొండ జిల్లా మిర్యాలగూడ మండలంలోని అవంతిపురం కొండపై కొలువు దీరిన శ్రీదేవి భూదేవి సమేత శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో గల వరసిద్ధి వినాయకుని ఆలయంలో చత్రపతి శివాజీ యూత్ కమిటీ నిర్వహించిన 18వ వార్షికోత్సవ నవరాత్రి ఉత్సవాలు వేద పండితులు రాధాకృష్ణ అయ్యగారి పర్యవేక్షణలో బుధవారం ఎమ్మార్వో సురేష్ కుమార్, రూరల్ సీఐ పి ఎన్ డి ప్రసాద్, ఎస్సై లక్ష్మయ్య, ఆర్ఐ సత్యనారాయణ, పంచాయతీ కార్యదర్శి గాయత్రి.. భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. నవరాత్రుల్లో భాగంగా ఎనిమిదవ రోజు బుధవారం గుమ్మడెల్లి చిన్న సోమయ్య దంపతులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి సుమారు 600 మందికి అన్న ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు పోలిశెట్టి వీరయ్య, లింగంపల్లి రవి, నాగాటి సుధీర్ బాబు, లింగంపల్లి లక్ష్మణ్, గుమ్మడెల్లి భరత్, కుర్ర రామస్వామి, షేక్ రహీం, చిట్యాల సైదులు, గుజ్జా శీను, చదుర్ల సాగర్, కిషోర్, అరవింద్, అభిలాష్, మురళి, సాయిరాజు, అనిల్, కందాటి లక్ష్మయ్య, నరేష్.. గ్రామ పెద్దలు చిమట పెద్ద మదర్, గుమ్మడెల్లి పెద్ద సోమయ్య, ఉప్పుతల్ల మహేష్, కుర్ర వెంకన్న, యాదమ్మ, తదితరులు పాల్గొన్నారు.





# గణపతి నవరాత్రుల ఉత్సవాల్లో పాల్గొన్న నెమలి అనిల్ కుమార్





**ఉప్పల్, సెప్టెంబర్ 3 ( నమస్తే హైదరాబాద్):** గణపతి నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా మంగళవారం రాత్రి ఉప్పల్ నియోజకవర్గం లోని పలు డివిజన్లలో నిర్వహించిన అన్నదాన, నిమజ్జన కార్యక్రమాల్లో గ్రేటర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు నెమలి అనిల్ కుమార్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. శాంతి యూత్ క్లబ్,ఓల్డ్ మల్లాపూర్,కూరాకుల మల్లికార్జున్, టీం,కైలాసగిరి,%ఎ.దీ% కాలనీ డివిజన్,శ్రీ సిద్ధి వినాయక యూత్ అసోసియేషన్,భవాని నగర్ కాలనీ, కేవెల్ .రెడ్డి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్, యువ యూత్ అసోసియేషన్,%టా.ఎ% నగర్ కాలనీ, భవాని నగర్ కాలనీ,మిన్కు రాయ్ %ఉ% టీం,%ఖ.ా% రెడ్డి నగర్ కాలనీ, ఎస్ వి. నగర్ ఫేజ్-3, బాబీ గౌడ్ %ఉ% టీం,ఓల్డ్ మీర్పేట్, ఎన్ ఎఫ్ సి కాలనీ తదితర ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన వినాయక మండపాలు అనిల్ కుమార్ ప్రత్యేక పూజలు చేసిన అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

# రాష్ట్ర అసెంబ్లీలోబీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఏకగ్రీవ తీర్మానం ఆమోదం

**నమస్తే హైదరాబాద్ :** మన తెలంగాణ చరిత్రలో ఒక చారిత్రాత్మక ఘట్టం చోటు చేసుకుంది. టీపీసీసీ ఆదేశాల మేరకు రాష్ట్ర అసెంబ్లీలో బి.సి.లకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ఏకగ్రీవ తీర్మానం ఆమోదించబడింది. ఇది సాధారణ నిర్ణయం కాదు, ఇది దశాబ్దాలుగా బి.సి.లు ఎదురుచూస్తున్న కల నేటి రోజున నిజమైంది.ఎన్నో తరాలుగా వెనుకబడిన వర్గాలు సమాన హక్కుల కోసం పోరాడాయి. సమాజంలో, రాజకీయాల్లో తమకు తగిన స్థానం రావాలని ఆరాటపడ్డాయి. కానీ ఆ కల ఎప్పుడూ నెరవేరలేదు. నేడు కాంగ్రెస్ ప్రభుత్వం, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీని నిలబెట్టి, బి.సి.ల చరిత్రలో ఒక సువర్ణ అధ్యాయాన్ని లిఖించింది..ఈ సందర్భంలో, బిల్లును ఆమోదింపజేసి బి.సి.లకు గౌరవం కల్పించినందుకు మా ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే కి మన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. అలాగే, లోక్ సభ ప్రధాన ప్రతిపక్ష నేత శ్రీ రాహుల్ గాంధీ గారు ఎప్పుడూ వెనుకబడిన వర్గాల పక్షాన నిలబడ్డారు. ఆయనకు ప్రత్యేక కృతజ్ఞతలు..

పీసీసీ అధ్యక్షులు శ్రీ మహేష్ కుమార్ గౌడ్ , ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క , రాష్ట్ర మంత్రివర్గంలోని ప్రతి ఒక్కరికీ మనఃపూర్వక కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను. వీరి సమష్టి కృషి వల్లే ఈ చారిత్రాత్మక తీర్మానం సాధ్యమైంది..ఇకపై బి.సి.లు రాజకీయంగా, సామాజికంగా కొత్త శక్తిగా నిలబడతారని, వారి కలల తెలంగాణ సాకారమవుతుందని నమ్ముతున్నాను. ఇది కేవలం ఆరంభం మాత్రమే భవిష్యత్తులో కూడా కాంగ్రెస్ పార్టీ వెనుకబడిన వర్గాలకు అండగా నిలిచి, సమాజంలో ప్రతి ఒక్కరికీ సమానత్వం, గౌరవం, న్యాయం సాధించే వరకు నిరంతర పోరాటం కొనసాగిస్తుంది..పాలకుర్తి నియోజకవర్గ శాసన సభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి టీపీసీసీ ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి ఆదేశానుసరంగా...



తొర్రూర్ మండలంలో ఈరోజు ప్రెస్ మీట్ లో భాగంగా మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల కుమార్ ,పట్టణ అధ్యక్షులు సోమా రాజశేఖర్ ,బ్లాక్ మహిళా అధ్యక్షురాలు పింగిలి ఉష ,మండల,పట్టణ యూత్ అధ్యక్షులు ప్రవీణ్ యాదవ్,మహేష్ యాదవ్, మాజీ అధ్యక్షులు చెవిటి సధాకర్,మాజీ చైర్మన్ రామచంద్రయ్య మండల ఎస్టి సెల్ అధ్యక్షులు రవి నాయక్ మాజీ వార్డు మెంబర్ దొంగరి శంకర్ మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్స్ లికానర్ల రవి,గద్దల పరశురాంనాయకులు వెంకటాచారి,మహేశ్వరి,అనిత,రాణి, సోమిరెడ్డి,వెంకట్ రెడ్డి,బిక్షం,రమేష్ ,దేవేందర్ రాజు,రాగ్య నాయక్, కుంభం మహేష్,చంటి,రాంబాబు,కుశాల్,సాగర్,వెంకన్న ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# హబ్సిగూడ లో భిన్నత్వంలో ఏకత్వంగా గణేష్ నవరాత్రి ఉత్సవాలు



**ఉప్పల్, సెప్టెంబర్ 3 (నమస్తే హైదరాబాద్)** మతసామరస్యానికి ప్రతీకగా సాగే వినాయక నవరాత్రి ఉత్సవాల్లో హబ్సిగూడ స్ట్రీట్ నంబర్ -5 వాసవి నగర్ లోని గణేశ్ మండపం ఓ ఉదాహరణ. ఇక్కడ హిందువులతో పాటు ముస్లింలు కూడా 'బోలో గణేశ్ మహారాజ్ కీ జై' అంటూ నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొంటూ మతసామరస్యాన్ని చాటి చెప్తున్నారు . కాలేరు యమున బాయి ట్రస్ట్ ఛైర్మన్ కాలేరు జై నవీన్ అధ్వర్యంలో వివిధ పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. అసలైన తెలంగాణ సంస్కృతి ఇదే పలువురు ప్రశంసలు కురిపిస్తున్నారు. ఈ సందర్భంగా కాలేరు జై నవీన్ మాట్లాడుతూ ప్రతి ఏడు లాగే ఈ సంవత్సరం కూడా గణేష్ నవరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తూ అన్ని మతాల వారిని నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొనేలా అవసరమైన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

# రామంతపూర్ లో విగ్నేశ్వరుడికి ప్రత్యేక పూజలు నిర్వహించిన కాంగ్రెస్ నాయకులు



**ఉప్పల్, సెప్టెంబర్ 3 ( నమస్తే హైదరాబాద్):** రామంతాపూర్ మెయిన్ రోడ్ శ్రీ లక్ష్మీ గణపతి ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో డి మార్ట్ పక్కన కామేశ్వరరావు, వెంకట్రావ్ ల ఆధ్వర్యంలో లో ఏర్పాటు చేసిన వినాయక మండపం దగ్గర ప్రత్యేక పూజ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జనంపల్లి వెంకటేశ్వర రెడ్డి, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ మాజీ కార్యదర్శి గడ్డం రవికుమార్, రామంతాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి దవిడ బోయిన గిరిబాబు లు పాల్గొన్నారు. పూజల అనంతరం నిర్వాహకులు వారిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విఘ్నేశ్వరుడి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని కోరుకున్నట్లు వెల్లడించారు. వినాయక నిమజ్జనానికి రాష్ట్ర ప్రభుత్వం అవసరమైన ఏర్పాట్లు చేసిందని అన్నారు.

# తెలంగాణ రాష్ట్ర ఏఎంసీ చైర్మన్ గా ఎన్నికైన ముప్ప గంగారెడ్డి

## చైర్మన్ ముప్ప గంగారెడ్డిని సన్మానించిన వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ నరకుడు వెంకటయ్య





**నమస్తే హైదరాబాద్ :**ఈరోజు, తెలంగాణ రాష్ట్రంలోని అన్ని ఏ.ఎం.సీ ల చైర్మన్లు కండ్లకోయ లో సమావేశమై... తెలంగాణ రాష్ట్ర ఏ.ఎం.సీ ల ఛైర్మన్ గా ముప్ప గంగారెడ్డి ని మరియు అధ్యక్షునిగా మధుసూదన్ రెడ్డి ,రాష్ట్ర సలహాదారుగా కేసముద్రం మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి ని ఏకగ్రీవంగా ఎన్నుకున్న సందర్భంగా పరకాల మార్కెట్ కమిటీ చైర్మన్,ఉమ్మడి వరంగల్ జిల్లాల మార్కెట్ ల అధ్యక్షుడు చందుపట్ల రాజిరెడ్డి,వర్ధన్నపేట ఏ.ఎం.సీ ఛైర్మన్ నరుకుడు వెంకటయ్య లు వారిని ప్రత్యేకంగా అభినందించి, శుభాకాంక్షలు తెలియజేసినారు.

# ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఆదేశాల మేరకు వినాయకుని నిమజ్జనానికి ఏర్పాట్లుచేసిన కాంగ్రెస్ జిల్లా నాయకులు కర్ర హరీష్ రెడ్డి





**నమస్తే హైదరాబాద్ :** వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంతి ఐపిఎస్ అధికారి కేఆర్ నాగరాజు ఆదేశాల మేరకు 45వ డివిజన్ తరాలపల్లి, కుమ్మరిగూడెం, అయోధ్యపురం గ్రామాల వినాయకులు నిమజ్జనానికి వచ్చేదారి గుంతల మయంగా ఉండడంతో మొరంతో గుంతలు పూడ్చి దారి చదునిచేసి చెరువు కట్టవద్ద నిమజ్జనానికిగల అన్ని ఏర్పాట్లు చేసిన కాంగ్రెస్ జిల్లా నాయకులు కర్ర హరీష్ రెడ్డి ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు బషీర్,సీనియర్ నాయకులు యాదవరెడ్డి,చంద్రుడు, యాదగిరి,నక్కల్ యాదగిరి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# బాస్కెట్బాల్ జట్టుకు ఎంపికైన శ్రీ గాయత్రి విద్యా పరిషత్ డిగ్రీ కళాశాల విద్యార్థి



**నమస్తే హైదరాబాద్ :**శ్రీ గాయత్రి డిగ్రీ కళాశాలలో బి ఎ రెండవ సంవత్సరం చదువుతున్న చదలవాడ హేమంత్ ఆగస్ట్ 14వ తేదీ నుండి 17వ తేదీ వరకు తూర్పుగోదావరి జిల్లా పిఠాపురంలో జరిగిన పదవ జూనియర్ బాలుర బాస్కెట్బాల్ పోటీలలో ఉమ్మడి ప్రకాశం జిల్లా జట్టుకి ఎంపిక కాబడి అత్యుత్తమ ప్రదర్శన చేసి రాష్ట్ర జట్టుకి ఎంపిక కాబడి, పిఠాపురంలో జరిగిన రాష్ట్ర శిక్షణ శిబిరంలో పాల్గొని పంజాబ్ రాష్ట్రంలోని లూథియానా లో సెప్టెంబర్ రెండవ తేదీ నుండి 9వ తేదీ వరకు జరుగు జాతీయ స్థాయి పోటీలలో ఆంధ్రప్రదేశ్ జట్టు తరపున ఆడుటకు ఆంధ్రప్రదేశ్ జట్టు బయలుదేరి వెళ్లినది. చదలవాడ హేమంత్ గతంలో అండర్ 19 స్కూల్ గేమ్స్ బాస్కెట్బాల్ ఆంధ్రప్రదేశ్ జట్టుకి ఎంపిక కాబడి జాతీయస్థాయి పోటీలలో పాల్గొన్నారు. ఉమ్మడి ప్రకాశం జిల్లా బాస్కెట్బాల్ అసోసియేషన్ ద్వారా శిక్షణ పొంది మరియు రాష్ట్ర బాస్కెట్బాల్ అసోసియేషన్ కళాశాల సహకారంతో మరియు తన యొక్క తల్లి కామాక్షి నాయుడు ప్రోత్సాహంతో ఈ పోటీలలో పాల్గొంటూ నాకు సహకరించిన జిల్లా అసోసియేషన్ స్టేట్ అసోసియేషన్ వారికి కృతజ్ఞతలు తెలియజేశాడు. చదలవాడ హేమంత్ కి అసోసియేషన్ ప్రెసిడెంట్ వలెటి రవీంద్ర,సెక్రటరీ తొట్టెంపూడి సుబ్బారావు, గాయత్రి విద్యాసంస్థల కరెస్పాండంట్ సిహెచ్ రామకృష్ణారావు ,విద్యాసంస్థల డైరెక్టర్ సిహెచ్ భరద్వాజ్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ పి.గీతా శ్రీనివాసరావు అభినందనలను తీయజేసారు.

## నకిలీ ఎరువులు అమ్మితే తస్మాత్ జాగ్రత్త: సిఐ హెచ్చరిక




**నమస్తే హైదరాబాద్ :**రూరల్ పరిధిలో ఎవరైనా డీలర్లు నకిలీ ఎరువులు, పురుగుమందులు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని సిఐ మల్లికార్జునరావు బుధవారం హెచ్చరించారు. రైతులకు తప్పనిసరిగా ఎరువులు అందుబాటులో ఉంచాలని ఆయన సూచించారు. ఎరువులను నిలువవుంచి బ్లాక్ లలో అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ మల్లికార్జునరావు తెలియజేశారు. ఎరువుల దుకాణాలపై నిరంతరం తమ పర్యవేక్షణ ఉంటుందని ఆయన చెప్పారు. రైతులకు ఎరువులు అందకపోతే నేరుగా తనకు ఫిర్యాదు చేయవచ్చని సీఐ మల్లికార్జున రావు తెలిపారు. ఈ విషయాన్ని రైతులందరూ గమనించాలని కోరారు.

## ఎమ్మెల్యే తో కలిసి పవన్ బర్డే వేడుకల్లో పాల్గొన్న సౌమిత్

**నమస్తే హైదరాబాద్ :** పెదకూరపాడు నియోజకవర్గం, పెదకూరపాడు మండలం,కాశిపాడు గ్రామంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత,కొణిదల పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకల్లో పెదకూరపాడు నియోజకవర్గ శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ తో కలిసి పాల్గొన్నారు పెదకూరపాడు తెలుగుదేశం పార్టీ యువ నాయకులు మేదరమెట్ల సౌమిత్ చౌదరి సందర్భంగా పవన్ కళ్యాణ్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో చౌదరి ఫ్రెండ్ సర్కిల్ తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు



## కూరగాయల విత్తనాల పంపిణీ కార్యక్రమం



**నమస్తే హైదరాబాద్ :**మండలంలో సిఆర్పి లకు వి ఓ ఏ లకు తడి చెత్త , పొడి చెత్త ఏ విధంగా ఇవ్వాలి బిన్ అండ్ బ్యాగ్ గురించి వివరించారు. ఈకార్యక్రమంలో భాగంగా వెలుగు గ్రూప్ సభ్యులకు కూరగాయల విత్తనాలు పంపిణీ చేసినందున వారికి ఎస్ డబ్ల్యు పి సిషెడ్ లో తయారు చేసిన వర్మీ రెండు కేజీల పాకెట్ లు వారికి రూ 15.00 ల లెక్కన అందజేస్తామనీ తెలిపారు. వయోజన విద్య)పై అవగాహన శిక్షణ బుధవారంజరిగి%శీ%ది. ఈ కార్యక్రమములో ఇన్చార్జ్ ఎంపీడీవో నరేంద్ర దేవ్, డిప్యూటీ ఎంపీడీవో. పాలెం పంచాయతీ కార్యదర్శి హాజరయ్యారు.




**నమస్తే హైదరాబాద్** సెప్టెంబర్ 3-2025 ఈనెల 1,2 తేదీలలో ఒంగోలు, వ ా ర్కాపు ర ం పట్టణాల్లో స్థానిక బిజెపి నాయకులు అ కా ర ణ ం గా కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకులు లోక్సభ ప్రతిపక్ష నేత శ్రీ రాహుల్ గాంధీ , బొమ్మలను దగ్ధం చేసి, అనుచితంగా ప్రవర్తించిన బిజెపి నాయకుల మీద కేసులు నమోదు చేయాలని నేడు ఒంగోలు వన్ టౌన్ సిఐ నాగరాజు , మార్కాపూర్ పట్టణ సీఐ సుబ్బారావు ని కలిసి ఫిర్యాదు చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు..

## పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న భాష్యం, సుధా





**నమస్తే హైదరాబాద్ :** పల్నాడు జిల్లా పెదకూరపాడు నియోజకవర్గం క్రోసూరు మండలంలోని బయ్యవరం గ్రామంలో నిర్వహించిన రాష్ట్ర డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకల్లో పెదకూరపాడు శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ మరియు పెదకూరపాడు నియోజకవర్గ జనసేన సీనియర్ యువ నాయకులు బయ్యారం గ్రామానికి చెందిన సుధా సాంబశివరావు పాల్గొన్నారు ఈ కార్యక్రమాన్ని సుధా సాంబశివరావు ఆధ్వర్యంలో నిర్వహించారు ఎమ్మెల్యే మరియు సుధా సాంబశివరావు ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పవన్ కళ్యాణ్ అభిమానులకు కూటమి కార్యకర్తలకు నాయకులకు శుభాకాంక్షలు తెలియజేశారు అనంతరం ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ మాట్లాడుతూ కూటమి తెలుగుదేశం జనసేన, బిజెపి పార్టీలు కలిసి మెలిసి స్నేహభావంతో ప్రయాణిస్తున్నాయని రాష్ట్రాన్ని అభివృద్ధిలో నడిపిస్తున్నాయని తెలిపారు ఈ కలయిక ఎప్పుడు ఇలానే కొనసాగాలని మేము కోరుకుంటున్నామని అన్నారు జనసేన నాయకులు సుధా సాంబశివరావు మాట్లాడుతూ ముందుగా జై పవన్ కళ్యాణ్ గారు, జై జై, పవన్ కళ్యాణ్ గారు అంటూ నినాదాలు చేస్తూ అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర రాజకీయాలని శాసించి గత వైసిపి ప్రభుత్వాన్ని ఇంటికి పంపిస్తానని ఖరాకండిగా చెప్పి కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడానికి సింహభాగం కారణమైన పవన్ కళ్యాణ్ గారు రాబోయే రోజుల్లో మరెన్నో గొప్ప పదవులు అలంకరించాలని ఆయన కుటుంబం ఆయురారోగ్యాలతో నూరేళ్లు వర్ధిల్లాలని మనస్ఫూర్తిగా సదా సాంబశివరావు కోరుకుంటున్నాను అన్నారు ఈ కార్యక్రమంలో జనసైనికులు కూటమి నాయకులు కార్యకర్తలు వీర మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## గణేష్ పూజ కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే, సుధా





**నమస్తే హైదరాబాద్ :** పెదకూరపాడు నియోజకవర్గ జనసేన సీనియర్ నాయకులు బయ్యవరం గ్రామానికి చెందిన సుధా సాంబశివరావు ఆధ్వర్యంలో క్రోసూరు మండలం బయ్యవరం గ్రామంలో జరిగిన వినాయక స్వామి ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు పెదకూరపాడు నియోజకవర్గ శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ ఈ సందర్భంగా వినాయకుని కి ప్రత్యేక పూజలు నిర్వహించారు ప్రశాంత వాతావరణంలో నిమజ్జన కార్యక్రమాలను జరుపుకోవాలని గ్రామంలో గొడవలు పడకుండా అందరూ కలిసి మెలిసి ఉండాలని తెలిపారు కార్యక్రమంలో కూటమి నాయకులు జనసైనికులు తదితరులు పాల్గొన్నారు

## మాలేపాటి కుటుంబం నుంచి డి ఆర్ ఛానల్ ను కాపాడాలి..

### వైసీపీతో చీకటి కాపురం చేస్తున్న టీడీపీ నేత మాలేపాటి!

### కమిషన్ ఇవ్వలేదని నిందలు వేస్తున్న మాలెపాటి



**నమస్తే హైదరాబాద్** టిడిపి రాష్ట్ర కార్యదర్శి,రాష్ట్ర ఆగ్రో చైర్మన్ మాలేపాటి సుబ్బానాయుడు కుటుంబం నుంచి డి.ఆర్ ఛానల్ ను కాపాడాలని, మళ్లీ ఇప్పటి ఆక్రమించిన కాలువ శివారు ఉన్న భూమిని వెలికితీ య్యాలని మా ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి కి చెడ్డ పేరు తీసుకొచ్చేందుకు వైసీపీతో చీకటి కాపురం చేస్తున్న మాలేపాటి మానుకోవాలని దగదర్తి మండల టిడిపి నాయకులు మండిపడ్డారు. బుధవారం డి ఆర్ ఛానల్ వద్ద టిడిపి రాష్ట్ర కార్యదర్శి పమిడి రవికుమార్ చౌదరి, దగదర్తి టీడీపీ మండల కన్వీనర్ అల్లం హనుమంతరావు, కార్యదర్శి నెల్లూరు పార్లమెంటరీ రైతు ప్రధాన కార్యదర్శి జలదంకి శ్రీహరి, తలమంచి కెనాల్ నీటి సంఘం అధ్యక్షుడు శీనయ్య,టీడీపీ నాయకులు గున్నం హరి కిషోర్ రెడ్డి, రైతులతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు.రెండు రోజుల క్రితం మాలేపాటి సుబ్బానాయుడు డి. ఆర్ ఛానల్ పనులను పరిశీలించి పనులు నాసి రకంగా జరుగుతున్నాయని అసత్య ప్రచారాలు చేయడం జరిగిందన్నారు.దగదర్తి బుచ్చి రోడ్డులో ఉన్న ఆర్ అండ్ బి బ్రిడ్జి కింద సపోర్ట్ బల్లలు చూపించి పనులు నాసిరకంగా చేస్తున్నారని నిందలు వేయడం జరిగిందన్నారు. ఆర్ అండ్ బి బ్రీజీకి డి.ఆర్ ఛానల్ కి ఏమి సంబంధం కూడా తెలియని మాలేపాటి మాట్లాడటం హాస్యాస్పదం గా ఉందన్నారు. డియర్ ఛానల్ కాంట్రాక్టర్ వద్ద కోటి యాభైలక్షలు కమిషన్ అడిగింది నిజం కాదా అని కమిషన్ ఇవ్వలేకపోవడంతో ఇలాంటి నిందలు వేయడం సబబు కాదన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఒకటిన్నర సంవత్సరం లోనే కావలిలో అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్న ఎమ్మెల్యే కృష్ణారెడ్డి ని చూసి ఓర్వలేక వైసీపీ వాళ్ళతో చీకటి ఒప్పందం కుదుర్చుకొని ఇలాంటి నిందలు వేస్తే సహించేది లేదని మండిపడ్డారు. డి. ఆర్ ఛానల్ కాలువకు సంబంధించిన నాలుగు ఎకరాలు ఒకటిన్నర కోటి విలువ చేసే శివారు ఉన్న భూమి ని ఆక్రమించు కుంది మీరు కాదా అని అన్నారు. మీరు నిజాయితీపరులైతే రేపు జెసిపి తీసుకొని వచ్చి నువ్వు ఆక్రమించుకున్న భూమిని కాలువకు ఇస్తావా అని సవాలు విసిరారు. ఇంకోసారి మా ఎమ్మెల్యే కృష్ణారెడ్డి జోలికి వస్తే ఖబర్దార్ మాలేపాటి ని అంతు తెలుస్తాం అని మండిపడ్డారు.ఈ కార్యక్రమంలో పమిడి రవికుమార్ చౌదరి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, అల్లం హనుమంతరావు,దగదర్తి మండల అధ్యక్షులు,జలదంకి శ్రీహరి నెల్లూరు పార్లమెంటరీ రైతు ప్రధాన కార్యదర్శి,పులి శీనయ్య తలమంచి మేజర్ కెనాల్ నీటి సంఘం అధ్యక్షులు, గున్నం రెడ్డి హరీ కిషోర్ రెడ్డి తెలుగుదేశం పార్టీ నాయకులు, వడ్డే వెంకటేశ్వర్లు నాయుడు దగదర్తి నీటి సంఘ ఉపాధ్యక్షులు, పాపన మల్లికార్జున రెడ్డి చెన్నూర్ నీటి సంఘం అధ్యక్షులు, మాచు రవీంద్ర నాయుడు యూనిట్ ఇంచార్జ్, చేజర్ల ప్రభాకర్ రెడ్డి సొసైటీ డైరెక్టర్, పొంకం ప్రతాప్ యూనిట్ ఇంచార్జ్, వడ్డే వినయ్ కుమార్ అధ్యక్షులు, మద్దెల మల్లికార్జునరావు నీటి సంఘం అధ్యక్షులు, ప్రసాద్ నాయక్ ఏ ఎం సి డైరెక్టర్,బత్తల హాజరత్తయ్య, బొలిగండ్ల వెంకటరత్నం దగదర్తి సొసైటీ అధ్యక్షులు, డబ్బు రమణయ్య %ు ణ్రా% అధ్యక్షులు చేజర్ల ఇబ్రిన్.. రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పవన్ కళ్యాణ్ గారు.. మీ పోరాటం, ప్రస్థానం స్పూర్తిదాయకం.




**నమస్తే హైదరాబాద్** ఆంధ్ర రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ కి జన్మదిన శుభాకాంక్షలు. అమెరికా రాజధాని ప్రాంత పరిధిలో వందలాది మంది జనసేన పార్టీ అభిమాన సోదరుల సమక్షంలో పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఒక సామాన్యుని అసామాన్య పోరాట ప్రస్థానమే ఆయన జీవితం. ఎన్ని ఒడిదుడుకులు వచ్చినా తట్టుకొని ఎదురొడ్డి నిలబడి..ఓటమి నుండి నేర్చుకొని పోరాడి నిలిచి గెలిచే ప్రయాణమే మనిషి జీవితం అని సమాజానికి, కోట్లాది మందికి స్ఫూర్తినిచ్చిన మీ పోరాటం, ప్రయాణం, ప్రస్థానం స్పూర్తిదాయకం. కళాకారుల అంతిమ లక్ష్యం ప్రజా చైతన్యం, సమాజ హితం అని ఈ తరానికి మరో మారు నిరూపించిన మీరు ఈ తరం యువతకు మార్గదర్శకుడయ్యారు. ప్రజాభిమానంతో పాటు బాధ్యతగల ప్రభుత్వ భాగస్వామిగా కూడా మీ పాత్ర నేడు ప్రస్ఫుటం. విప్లవాత్మక నిర్ణయాలతో, అభ్యుదయ భావాలతో రాష్ట్రప్రగతిని, యువత భవితను సమున్నతంగా ముందుకు తీసుకెళ్లాలని ప్రవాస తెలుగువారందరం ఆశిస్తున్నాం..

# విరివిగా ప్రాణ వాయువును పొందాలంటే అధిక సంఖ్యలో మొక్కలను నాటాల్సిందే!-

## ఏ.కే.యూ వి.సి.ప్రొఫెసర్ డి.వి.ఆర్.మూర్తి విజ్ఞప్తి...

**నమస్తే హైదరాబాద్ :** పైసా ఖర్చు లేకుండా ప్రతి ఒక్కరూ స్వేచ్ఛగా, ఉచితంగా, విరివిగా ప్రాణ వాయువును పొందాలంటే అవకాశం ఉన్న ప్రతి చోటా అధిక సంఖ్యలో మొక్కలను నాటాల్సిందే అని ఆంధ్ర కేసరి యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ డి.వి.ఆర్.మూర్తి అన్నారు. ఆంధ్ర కేసరి యూనివర్సిటీ ప్రాంగణం నందు బుధవారం " స్వచ్ఛాంధ్ర - స్వర్ణాంధ్ర" కార్యక్రమంలో భాగంగా

వి.సి ప్రొఫెసర్ మూర్తి, స్థానిక రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బి. హరిబాబు, ఏ.కే.యూ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎన్. నిర్మలా మణితో కలిసి మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రాణకోటికి ప్రాణ వాయువును అందిస్తున్న మొక్కలు ప్రాణులు వదిలే కార్బన్ డయాఆక్సిడ్ ను స్వీకరిస్తాయని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్క పౌరుడు భాగస్వాముడై పల్లెలు, పట్టణాలు, నగరాలు అనే తారతమ్యం లేకుండా మొక్కలను విరివిగా పెంచ వలసిన ఆవశ్యకత గురించి ఆయన మాట్లాడారు. ఏ.కే.యూ నందు అపరిశుభ్ర వాతావరణాన్ని తొలగించడం, పరిశుభ్రత - పారిశుధ్యానికి అధిక ప్రాధాన్యతను కల్పించి యూనివర్సిటీ ప్రాంగణాన్ని అత్యంత సుందరంగాను, ఆహ్లాద కరంగాను, పచ్చదనం గాను తీర్చి దిద్దుతామని ఆయన పేర్కొన్నారు. స్థానిక రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బి. హరిబాబు మాట్లాడుతూ మొక్కలను అధికంగా పెంచడం వల్ల స్వచ్ఛమైన గాలిని అందిస్తాయని అంతే కాకుండా యూనివర్సిటీ పరిసరాలలో ఆహ్లాదకరమైన వాతావరణాన్ని విద్యార్థులకు అందజేయడం జరుగుతుందని అన్నారు. ప్రతి ఒక్కరూ వయస్సుతో సంబంధం లేకుండా అన్ని ప్రాంతాలలో అపరిశుభ్ర వాతావరణాన్ని తొలగించడం కోసం కృషి చేయాలని, మొక్కలను నాటడం ద్వారా హరిత వనాలను అభివృద్ధి చేయ వచ్చునని ఆయన. అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మాకంగా తీసుకొని నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాన్ని ఆంధ్ర కేసరి యూనివర్సిటీ ప్రాంగణంలో పూర్తి స్థాయిలో నిర్వహించడం జరుగుతుందని,



ఇందులో ఉన్నతాధికారుల తోబాటు బోధన,బోధనేతర సిబ్బంది, విద్యార్థినీ, విద్యార్థులు, ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లు భాగస్వాములు కావడం పట్ల ఆమె సంతృప్తిని వ్యక్తం చేశారు.ఆంధ్ర కేసరి యూనివర్సిటీ ఎన్.ఎస్.ఎస్. కో ఆర్డినేటర్ డాక్టర్ మండే. హర్ష ప్రీతం దేవ్ కుమార్ ఆద్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆంధ్ర కేసరి యూనివర్సిటీకి వి.సి. పి.ఏ. డాక్టర్ సి.హెచ్.నరేంద్ర, రిజిస్ట్రార్ పి.ఏ. ఎస్.బాల కృష్ణ, ప్రిన్సిపాల్ కార్యాలయం ఉద్యోగులు డాక్టర్ ప్రసన్న కుమార్, వి.కాశీ విశ్వనాధ్, ఆంధ్ర కేసరి యూనివర్సిటీ వనమాలి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# పొగాకు నారుమడుల పెంపకంలో జాగ్రత్తలు అవసరం...



**నమస్తే హైదరాబాద్ :**పొగాకు నారుమడులను సాగుచేసే రైతులు నాణ్యమైన నారును ఉత్పత్తి చేయాలని కందుకురు - 2 వేళం కేంద్రం నిర్వాహణాధికారి బి. చంద్ర శేఖర్ చెప్పారు. మండల పరిధిలోని పోలినేని పాలెం, ఉప్పలపాడు, చుండీ, అయ్యవారి పల్లె గ్రామాలకు బుధవారం క్షేత్ర సందర్శన వెళ్ళారు. రైతులకు పలు సూచనలను చేశారు. నారుమడికి పెట్టే నీటిలో క్లోరైడ్ 40 పీపీఎంకి మించి ఉండకూడదని చెప్పారు. అవసరమైన మేరకు అదికారులు సూచనలతో మందు చల్లాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ జీవో రాజ్ గోపాల్ , క్షేత్ర సహాయకులు పాల్గొన్నారు.

# విప్పర్లలో గణేష్ పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే భాష్యం



**నమస్తే హైదరాబాద్ :** క్రోసూరు మండలం విప్పర్ల గ్రామంలో జరిగిన వినాయక స్వామి ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు పెదకూరపాడు నియోజకవర్గ శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు ప్రశాంత వాతావరణంలో విభజన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు నాయకులు కొండవీటి శ్రీను, నల్లజాల సదాశివరావు తదితరులు పాల్గొన్నారు

# పెచ్చులు ఊడుతున్నపాత హాస్పిటల్ కొత్త హాస్పిటల్ కి వెళ్ళేదిఎప్పుడు





**నమస్తే హైదరాబాద్ :** పల్నాడు జిల్లా పెదకూరపాడు గ్రామంలో సత్తనపల్లి ఎమ్మెల్యే కన్నా హయాంలో పెదకూరపాడు నియోజకవర్గంలో పెదకూరపాడు గ్రామంలో దరిదాపు 40 సంవత్సరాల క్రితం పాటిబండ్ల వెళ్లే రోడ్డు మార్గంలో ప్రభుత్వ ఆసుపత్రి నిర్మించారు అది ఇప్పుడు పూర్తిగా నిర్వీర్యంఐ శిధిలావస్థకు చేరుకొని రోగులను ఉంచే గదులులలో హాస్పటల్ స్లాబ్ పెచ్చులు ఊడిపడి పేషెంట్లు కూడా ఇబ్బందికి గురవుతున్నారు అయితే ఇంకో విషయం ఏంటంటే దీని పక్కనే కొత్త హాస్పిటల్ ఒకటి దరిదాపు 10 కోట్ల నిర్మాణంతో నిర్మించారు కానీ అది ఇప్పటి వరకు ప్రారంభానికి నోచుకోలేదు కూటమి ప్రభుత్వం మెరుగైన వసతులు అందిస్తుంది కానీ ఔట్ పేషెంట్ పెరుగుతున్నారు కాబట్టి హాస్పిటల్ తగినంతగా సదుపాయాలు లేవు ఒకే విషయం చెప్పాలంటే టోటల్గా హాస్పిటల్ పేషెంట్లు తాటికి సరిపోవట్లేదు అందుట్లో హాస్పిటల్లో వైద్య సదుపాయాలు అరకొరగా ఉండటంతో ఇక్కడ వైద్య సదుపాయాలు లేని కొన్ని ఎమర్జెన్సీ కేసుల్ని కూడా ఇక్కడ డాక్టర్లు గుంటూరు లేదా సత్తనపల్లికి రిఫర్ చేయవలసిన పరిస్థితి నర్సుల పనితీరు బాగుంది షిఫ్ట వారిగా హాస్పిటల్ లో పేషెంట్లకు అందుబాటులో ఉంటున్నారు ల్యాబ్ టెక్నీషియన్స్ గాని, ఎన్టీఆర్ వైద్య సేవ, ఓపి కంప్యూటర్ ఆపరేటర్స్, అన్ని బాగున్నాయి కొన్ని రకాల ఎమర్జెన్సీ వైద్య పరికరాలు హాస్పిటల్ కి కల్పించి పాత హాస్పిటల్ ను కొత్త హాస్పిటల్ కి తరలిస్తే బాగుంటుందని ప్రజల అభిప్రాయపడుతున్నారు ఎమ్మెల్యే చొరవ తీసుకొని త్వరితగతిన పనిని చేపట్టాలని మండల ప్రజలు కోరుతున్నారు ఎమర్జెన్సీ గా ఎవరికైనా బ్లడ్ అవసరం అయితే ఏర్పాటు చేసే పరిస్థితి లేదు సత్తనపల్లి కి గుంటూరు కి లేదా వారి బంధువులు బ్లడ్ తీయాల్సిందే బ్లడ్ కు సంబంధించి కూడా హాస్పటల్లోనే లభ్యమయ్యేటట్లు బ్లడ్ బ్యాంకు కి ఎమ్మెల్యే ప్లాన్ చేయాలని ప్రత్యేకమైన చర్యలు తీసుకుంటే బాగుంటుందని ప్రజలు అంటున్నారు

# నిమజ్జనంలో సినీ ఆర్టిస్టులతో గెస్ట్ గా పాల్గొన్న గంగారావు



**నమస్తే హైదరాబాద్ :** గుంటూరు నగరంలోని పట్టాభి సీతారాంనగర్ 9వ లైన్ లో గణేష్ నిమజ్జనం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు బెల్లంకొండ బీసీ సెల్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గుంజా గంగారావు ఈ సందర్భంగా సినీ ఆర్టిస్ట్ చిత్రం శ్రీను ,జబర్దస్త్ ఆర్టిస్ట్ చిట్టిబాబు, బంగారు బాబు, తిరుపతిరావు, వెంకటేశ్వర్లు, శ్రీనివాసరాజు తదితర కమిటీ మెంబర్లకు గంగారావు శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా గంగారావు మాట్లాడుతూ నిమజ్జన కార్యక్రమానికి ఆహ్వానించినందుకు సినీ ఆర్టిస్టులతో కలిసి పాల్గొన్నందుకు సంతోషంగా ఉందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఇంకా నితీష్ మణికంతు,ఏసు పదం ,వెంకటగిరి, కోటేశ్వరరావు, తదితరులు గంగారావు పాటు పాల్గొన్నారు

# మహిళలకు అండగా ఉండేది టిడిపిప్రభుత్వం ..

## ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి

**నమస్తే హైదరాబాద్ :**మహిళలకు అండగా ఉండేది తెలుగుదేశం ప్రభుత్వం మాత్రమేనని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి అన్నారు. పట్టణంలో బుధవారం నిర్వహించిన స్త్రీ శక్తి కార్యక్రమం విజయవంతమైంది. వేలాదిగా మహిళలు పాల్గొని ఈ కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. మొదటగా, ఎమ్మెల్యే క్రిష్ణారెడ్డి స్వర్గీయ నందమూరి తారకరామారావు విగ్రహానికి పూలమాల వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం మహిళలతో కలిసి సెల్ఫీ పాయింట్ నుండి ఆర్టీసీ బస్టాండ్ వరకు ర్యాలీగా చేరుకొని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అక్కడి నుండి బ్రిడ్జి సెంటర్ వరకు ర్యాలీ కొనసాగింది. ఈ సందర్భంగా సభలో ఆయన మాట్లాడుతూ స్త్రీలు సృష్టికి మూలమన్నారు. ఇంటి ఇల్లాలు ఆనందంగా ఉంటే ఆ ఇంటి వాతావరణం సుఖశాంతులతో నిండి ఉంటుందని, అందుకే తల్లిని శాస్త్రం ఆరు చేతులు కలిగిన శక్తిగా వర్ణించిందని ఆయన అన్నారు. తెలుగుదేశం పార్టీ స్థాపకుడు నందమూరి తారకరామారావు నుంచి నేటి వరకు తెలుగుదేశం పార్టీ మహిళల అభ్యున్నతికి కట్టుబడి ఉందని గుర్తుచేశారు. 1988లో మహిళలకు ఆస్తులపై హక్కులు కల్పించడంలో ఎన్టీఆర్ చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్నారని, అనంతరం చంద్రబాబు నాయుడు హయాంలో ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని ఆయన వివరించారు. గ్యాస్ సిలిండర్లు, స్టౌలు అందజేసిన తొలి ప్రభుత్వం టిడిపీ అని పేర్కొన్నారు. ఇళ్ల పట్టాలు, భూమి హక్కులు మహిళల పేరుమీదే ఇచ్చే విధానాన్ని ప్రారంభించిందని గుర్తుచేశారు. డ్వాక్రా సంఘాల ఏర్పాటు ద్వారా మహిళలకు పొదుపు అలవాటు, రుణాల సౌకర్యం కల్పించబడిందని తెలిపారు. భవిష్యత్తులో వడ్డీ లేని రుణాలు రూ.10 లక్షల వరకు అందించే పథకం అమలులోకి వస్తుందని హామీ ఇచ్చారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కొనసాగుతుందని చెప్పారు. గ్యాస్ సిలిండర్ల సబ్సిడీని నేరుగా మహిళల ఖాతాల్లో జమ చేసే ఆలోచనలో ఉన్నారని వెల్లడించారు. అదేవిధంగా,




విద్యార్థుల చదువుల కోసం ప్రతి పిల్లవాడికి రూ.13,000 రూపాయల ఆర్థిక సాయం, యూనిఫాంలు, షూ, పుస్తకాల పంపిణీ జరుగుతోందని తెలిపారు. మహిళలు ఓటు శక్తితో సమాజంలో మార్పు తేవగలరని చెప్పారు. నాకు మీరు ఇచ్చిన మద్దతు, ప్రేమ, ఆశీస్సులతో కావలి అభివృద్ధికి నేను మీ ఇంటి బిడ్డగా ఎల్లప్పుడూ కాపాడుతానని హామీ ఇచ్చారు. తెలుగు మహిళ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు గుంటుపల్లి శ్రీదేవి చౌదరి మాట్లాడుతూ కావలిని కాపు కాసే నాయకుడు మనకు దొరకటం అదృష్టమని ఎమ్మెల్యే కృష్ణారెడ్డి గురించి గొప్పగా వివరించింది. ఇలాంటి ఎమ్మెల్యేలు కావలికి పరిచయం చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కు ధన్యవాదాలు తెలిపింది. చంద్రబాబు మహిళలకు అందిస్తున్న పథకాలను సందర్భంగా వివరించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున మహిళలు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి టెలికాన్ఫరెన్స్ లో పాల్గొన్న కలెక్టర్ వెంకట మురళి

**నమస్తే హైదరాబాద్** కలెక్టర్ వెంకట మురళి తన కార్యాలయం నందు బుధవారం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తో జరిగిన టెలి కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. జిల్లాలో ఎరువుల కొరత లేకుండా తీసుకుంటున్న చర్యలను గురించి కలెక్టర్ వెంకట మురళి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కు వివరించారు. నిరంతరం ఎరువులు దుకాణాలపై పర్యవేక్షణ ఉంచుతున్నట్లు కలెక్టర్ తెలియజేశారు. రైతులకు ఎక్కడ ఎరువుల కొరత లేకుండా చూస్తున్నట్లు కలెక్టర్ వెంకట మురళి పేర్కొన్నారు. అధికారులు బృందాలుగా ఏర్పడి ఎరువుల దుకాణాలలో తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఎరువులు సరఫరా కావాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలియజేశారు. నకిలీ ఎరువులపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ తో పాటు ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.



# సినిమా



## రంగస్థలం సినిమాలో సమంత పాత్రను మిస్ చేసుకున్న హీరోయిన్.

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ సినిమాల క్రేజ్ గురించి చెప్పక్కర్లేదు. ఆర్ఆర్ఆర్ సినిమాతో ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకున్నారు. చిరుత సినిమాతో హీరోగా అరంగేట్రం చేసిన చరణ్.. రంగస్థలం సినిమాతో నటుడిగా ప్రశంసలు అందుకున్నారు. రామ్ చరణ్ కెరీర్ లో బిగ్గెస్ట్ హిట్ గా నిలిచిన మూవీ ఇది. డైరెక్టర్ సుకుమార్ దర్శకత్వం వహించిన ఈ సినిమా ఎంత పెద్ద హిట్ అయ్యిందో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఇందులో చిట్టిబాబు పాత్రలో చరణ్ యాక్టింగ్ అద్భుతమనే చెప్పాలి. వినికిడి సమస్య ఉన్న పాత్రలో చరణ్ నటన జనాలను కట్టిపడేసింది. 1980వ దశకంలో ఒక ఊరిలో జరిగే కథను ఆధారంగా వచ్చిన ఈ చిత్రంలో చరణ్ అన్న కుమార్ బాబు పాత్రలో ఆది పినిశెట్టి, ఊరి పెద్ద ఫణీంద్ర భూపతి పాత్రలో జగపతి బాబు నటించారు. ఇక ఇందులో చరణ్ సరసన సమంత కథానాయికగా నటించిన సంగతి తెలిసిందే.ఈ సినిమాతో సమంతకు సైతం మంచి క్రేజ్ వచ్చింది. అయితే ఇందులో సమంత కంటే ముందు అనుకున్న హీరోయిన్ ఎవరో తెలుసా.. ? అంతేకాదు ఆ హీరోయిన్ తో రెండు షెడ్యూల్స్ కూడా చేశారట. కానీ ఆ తర్వాత ఆమె సినిమా నుంచి తప్పుకుందని వార్తలు వచ్చాయి. ఆమె ఎవరో కాదు.. మలయాళఈ బ్యూటీ అనుపమ పరమేశ్వరన్. రంగస్థలం సినిమాలో రామ్ చరణ్ సరసన సామ్ కంటే ముందు అనుపమను సెలక్ట్ చేశారట. అయితే ఈ చిత్రంలో పల్లెటూరి అమ్మాయి పాత్రలో బర్రెలను కడగడం, చెరువులో తోమడం వంటివి చేయాల్సి వచ్చింది. దీంతో అనుపమ ఈ సినిమా నుంచి తప్పుకుందట.ఆ తర్వాత ఆమె స్థానంలోకి సమంతను తీసుకున్నారు సుకుమార్. ఈ మూవీలో సమంత యాక్టింగ్ గురించి చెప్పక్కర్లేదు. రామలక్ష్మీ పాత్రకు ప్రాణం పోసింది సామ్. అయితే అనుపమ నిజంగానే ఈ సినిమా నుంచి తప్పుకుందా ? అనే విషయంలో మాత్రం క్లారిటీ రాలేదు. ప్రస్తుతం తెలుగు, మలయాళం చిత్రాల్లో నటిస్తుంది అనుపమ.






## ఖర్జూరం తినేవారు ఈ ఒక్క చిట్కా పాటిస్తే డబుల్ బెనిఫిట్!

ఖర్జూరం కేవలం రుచికరమైనది మాత్రమే కాదు, మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. ప్రతిరోజూ కొన్ని ఖర్జూరాలు తినడం వల్ల మన శరీరం శక్తివంతంగా ఉంటుంది. ఎన్నో రకాల ఆరోగ్య సమస్యలను నివారిస్తుంది. రోజూ ఖర్జూరం తినడం వల్ల కలిగే మేలు, దాని పోషక విలువలు ఏమిటో ఇప్పుడు తెలుసుకుందాం.లాభాలు

శక్తిని పెంచుతాయి: ఖర్జూరంలో సహజ చక్కెరలు ఉంటాయి. ఇవి తక్షణ శక్తిని ఇస్తాయి. పాలల్లో నానబెట్టి తాగితే, ఉదయాన్నే శక్తివంతంగా ఉంటారు.

జీర్ణక్రియ మెరుగు: ఖర్జూరంలో పీచు (ఫైబర్) అధికంగా ఉంటుంది. నానబెట్టడం వల్ల ఈ పీచు సులభంగా జీర్ణమవుతుంది. ఇది మలబద్ధకం సమస్యను నివారిస్తుంది. మొత్తం జీర్ణవ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది.

ఎముకలు బలంగా: ఖర్జూరం, పాలు రెండింటిలో కాల్షియం అధికంగా ఉంటుంది. ఎముకలు, దంతాలకు కాల్షియం అవసరం. ఇది ఆస్టియోపోరోసిస్ లాంటి సమస్యలను నివారిస్తుంది.

గుండెకు మంచిది: ఖర్జూరంలో ఉండే పొటాషియం రక్తపోటును నియంత్రిస్తుంది. పాలల్లో ఉండే మెగ్నీషియం గుండె ఆరోగ్యానికి తోడ్పడుతుంది.

చర్మం, జుట్టు అందం: ఖర్జూరంలో ఇనుము ఉంటుంది. ఇది రక్త ప్రసరణను మెరుగుపరుస్తుంది. జుట్టు పెరుగుదలకు సహాయం చేస్తుంది. పాలు, ఖర్జూరంలో ఉండే విటమిన్లు చర్మాన్ని పోషిస్తాయి. ఇది చర్మానికి సహజమైన మెరుపును ఇస్తుంది.

ఎలా తయారుచేయాలి?

ఒక గ్లాసు పాలలో 2-3 ఖర్జూరాలు రాత్రంతా నానబెట్టండి. ఉదయం ఆ మిశ్రమాన్ని తాగండి. కావాలంటే బ్లెండర్ లో వేసి షేక్ లా కూడా తీసుకోవచ్చు.



## రోజు ఈ గింజలు తింటే ఆరోగ్యానికి ఎన్ని లాభాలో తెలుసా..?

రోజువారీ డైట్‌లో గుమ్మడికాయ గింజలు చేర్చుకోవడం వల్ల బరువు తగ్గడంతో పాటు ఇమ్యూనిటీ పెంచుకోవచ్చు. వీటిలో విటమిన్స్, మినరల్స్, హెల్తీ ఫ్యాట్స్, యాంటీఆక్సిడెంట్లు, ఫైబర్ పుష్కలంగా ఉంటాయి. ముఖ్యంగా విటమిన్ సి, మెగ్నీషియం, ప్రోటీన్, జింక్, ఐరన్, పొటాషియం లాంటి న్యూట్రియెంట్స్ వీటిలో ఎక్కువగా ఉంటాయి. గుమ్మడికాయ గింజల వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాల గురించి ఇప్పుడు వివరంగా తెలుసుకుందాం.

యూరిన్ రిలేటెడ్ ప్రాబ్లమ్స్

గుమ్మడికాయ గింజల ఆయిల్ యూరిన్ రిలేటెడ్ ప్రాబ్లమ్స్‌ను తగ్గిస్తుంది. ఇవి ప్రోస్టేట్ గ్రంథి వాపును కూడా తగ్గించడంలో హెల్ప్ చేస్తాయి.

మెన్ ఫెర్టిలిటీ ప్రాబ్లమ్స్

మెన్ ఫెర్టిలిటీ ప్రాబ్లమ్స్‌లో గుమ్మడికాయ గింజలు చాలా ఇంపార్టెంట్. వీటిలో జింక్, మెగ్నీషియం ఎక్కువగా ఉండడం వల్ల స్పెర్మ్ కౌంట్ పెరుగుతుంది.

ఇమ్యూనిటీ

గుమ్మడికాయ గింజలలోని విటమిన్ సి ఇమ్యూనిటీని పెంచుతుంది. వైట్ బ్లడ్ సెల్స్ ప్రొడక్షన్ పెంచి బాడీని ఇన్ఫెక్షన్స్ నుంచి కాపాడుతుంది.

మంచి నిద్ర

పడుకునే ముందు కొన్ని గింజలు తింటే బాగా నిద్ర పడుతుంది. వీటిలోని ట్రిప్టోఫాన్ అనే అమైనో యాసిడ్ త్వరగా నిద్రలోకి జారుకోవడానికి హెల్ప్ చేస్తుంది. జింక్, రాగి, సెలీనియం లాంటి మినరల్స్ స్లీప్ క్వాలిటీని ఇంప్రూవ్ చేస్తాయి.

బ్లడ్ షుగర్ కంట్రోల్

గుమ్మడికాయ గింజలు బ్లడ్ షుగర్ లెవల్స్‌ను కంట్రోల్ చేయడంలో హెల్ప్ చేస్తాయి. వీటిలో ఉండే హైపోగ్లైసీమిక్ లక్షణాలు బ్లడ్ షుగర్, కొలెస్ట్రాల్ రిస్క్‌ను తగ్గిస్తాయి. డయాబెటిస్ రిస్క్‌ను తగ్గించడంలో కూడా ఇవి హెల్ప్ చేస్తాయి. గుమ్మడికాయ, అవిసె గింజలు కలిపి తినడం వల్ల డయాబెటిస్ ప్రాబ్లమ్స్ తగ్గుతాయని రీసెర్చ్‌లు చెబుతున్నాయి.

## హాయ్ దుబాయ్.. వచ్చేస్తున్నాం

ఆసియా కప్ 2025 సెప్టెంబర్ 9 నుండి ప్రారంభం కానుంది. ఈసారి టీమిండియా ఒక జట్టుగా కాకుండా, ఆటగాళ్లందరూ విడివిడిగా దుబాయ్‌కి వెళ్లనున్నారు. సాధారణంగా మన క్రికెటర్లు అందరూ ముంబైలో ఒకచోట కలిసి, అక్కడి నుంచి కలిసి వెళ్తారు. కానీ ఈసారి అలా కాకుండా బీసీసీఐ కొత్త ప్రణాళికను సిద్ధం చేసింది. దీని ప్రకారం ఆటగాళ్లు ఎక్కడున్నా సరే, తమ స్వస్థలాల నుంచి లేదా ప్రస్తుతం ఉన్న సిటీల నుంచి నేరుగా దుబాయ్‌కి విమానంలో వెళ్తారు. ఈ కొత్త ప్లాన్ వల్ల ఆటగాళ్లకు ప్రయాణ భారం తగ్గుతుంది. ఎందుకంటే, ముంబైకి వచ్చి, అక్కడ నుంచి మళ్ళీ దుబాయ్‌కి వెళ్లాల్సిన అవసరం లేదు. ఈ కొత్త ప్రణాళిక ద్వారా, ఆటగాళ్లందరూ సెప్టెంబర్ 4 సాయంత్రానికి దుబాయ్ చేరుకుంటారు. దీని వల్ల జట్టుకు కొత్త వాతావరణానికి అలవాటు పడటానికి, ప్రాక్టీస్ చేయడానికి సరిపడా సమయం లభిస్తుంది. సెప్టెంబర్ 5 నుండి ఐసీసీ అకాడమీలో ప్రాక్టీస్ మొదలుపెట్టి, తమ మొదటి మ్యాచ్‌కి సిద్ధమవుతారు.గ్రూప్ స్టేజ్ మ్యాచ్‌ల వివరాలు, వేదికలు

టీమిండియా గ్రూప్-ఎలో యూఏఈ, ఒమన్, పాకిస్తాన్‌లతో కలిసి ఉంది. భారత జట్టు లీగ్ దశలో మూడు ముఖ్యమైన మ్యాచ్‌లు ఆడనుంది. సెప్టెంబర్ 10న తమ మొదటి మ్యాచ్‌ను యూఏఈతో, సెప్టెంబర్ 14న పాకిస్తాన్‌తో, సెప్టెంబర్ 19న ఒమన్‌తో ఆడనుంది. ఈ మ్యాచ్‌లు అన్నీ రాత్రి 8:00 గంటలకు ప్రారంభమవుతాయి. మొదటి రెండు మ్యాచ్‌లు దుబాయ్ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియంలో జరుగుతాయి.




మూడవ మ్యాచ్ అబుదాబిలోని షేక్ జాయెద్ క్రికెట్ స్టేడియంలో జరుగుతుంది. ఈ టోర్నమెంట్ టీ20 ఫార్మాట్‌లో జరుగుతుంది. ప్రతి గ్రూప్‌లో అగ్ర రెండు జట్లు మాత్రమే సూపర్ 4కు అర్హత సాధిస్తాయి. భారత్, పాకిస్తాన్ సూపర్ 4లో కలిసే అవకాశాలు చాలా ఎక్కువగా ఉన్నాయి.

ఆసియా కప్ కోసం భారత జట్టు

ఆసియా కప్ 2025 కోసం బీసీసీఐ ప్రకటించిన భారత జట్టు చాలా బలంగా ఉంది. జట్టుకు కెప్టెన్‌గా సూర్యకుమార్ యాదవ్, వైస్ కెప్టెన్‌గా శుభమాన్ గిల్ వ్యవహరించనున్నారు. బ్యాటింగ్‌లో అభిషేక్ శర్మ, తిలక్ వర్మ, హార్దిక్ పాండ్యా, శివమ్ దూబే, రింకు సింగ్ వంటి యంగ్, అనుభవం ఉన్న ఆటగాళ్లు ఉన్నారు. ఈ ఆటగాళ్లందరూ గత కొన్ని మ్యాచ్‌లలో, ఐపీఎల్‌లో అద్భుతంగా రాణించారు. బౌలింగ్‌లో జస్ప్రీత్ బుమ్రా నాయకత్వం వహిస్తున్నాడు. అతనికి అర్ష్‌దీప్ సింగ్, వరుణ్ చక్రవర్తి, కుల్దీప్ యాదవ్, హర్షిత్ రాణా వంటి బౌలర్లు మద్దతు ఇస్తారు. వీరితో పాటు సంజు శాంసన్, జితేశ్ శర్మ వికెట్ కీపర్లుగా ఉన్నారు. యశస్వి జైస్వాల్, ప్రసిద్ధ్ కృష్ణ, వాషింగ్టన్ సుందర్, రియాన్ పరాగ్, ధ్రువ్ జురెల్ స్టాండ్-బై జాబితాలో ఉన్నారు. ఈ జట్టు సమతుల్యంగా ఉండటంతో ఆసియా కప్‌ను గెలిచే అవకాశాలు భారత్‌కు ఎక్కువగా ఉన్నాయని క్రికెట్ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.




## బుమ్రా ఔట్, ఫినిషర్‌గా శాంసన్..

ఆసియా కప్‌లో భారత క్రికెట్ జట్టు తన టైటిల్‌ను కాపాడుకోవడానికి సిద్ధంగా ఉంది. 2023 ఛాంపియన్ జట్టు సెప్టెంబర్ 10న యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (%ఖూజు%)తో తన ప్రచారాన్ని ప్రారంభిస్తుంది. ఈ మ్యాచ్ దుబాయ్ ఇంటర్నేషనల్ స్టేడియంలో జరుగుతుంది. ప్రస్తుత ఫామ్‌ను పరిశీలిస్తే, టీమిండియా టైటిల్ టోర్నమెంట్‌ను గెలుచుకోవడానికి బలమైన పోటీదారుగా ఉంది. కాగితంపై %ఖూజు% భారతదేశానికి సులభమైన మ్యాచ్‌గా అనిపించినప్పటికీ, స్వదేశీ పరిస్థితులలో ఆ జట్టు భారత జట్టుకు కఠినమైన సవాలును ఇవ్వగలదు.బలమైన ప్లేయింగ్-11తో బరిలోకి..

దక్షిణాఫ్రికా, ఆఫ్ఘనిస్తాన్ వంటి బలమైన జట్లను యూఏఈ సొంతగడ్డపై ఓడించింది. ఇలాంటి పరిస్థితిలో టీం ఇండియా ఆ చిన్న జట్టును తేలికగా తీసుకోకూడదు. గ్రూప్ రౌండ్‌లో ఒక్క ఓటమితో టోర్నమెంట్ నుంచి నిష్క్రమించే ప్రమాదం పెరుగుతుంది. ఈ మ్యాచ్ పాకిస్తాన్‌తో జరిగే మ్యాచ్, సూపర్ 4 కోసం భారత జట్టు తన అత్యుత్తమ ప్లేయింగ్ ఎలెవన్‌ను కనుగొనడానికి కూడా ఒక అవకాశంగా ఉంటుంది. ఈ మ్యాచ్‌లో టీం ఇండియా కొన్ని ప్రయోగాలు చేయవచ్చు.

శుభమన్, అభిషేక్ ఓపెనర్లుగా..

శుభ్‌మన్ గిల్, అభిషేక్ శర్మ భారత్ తరపున ఓపెనింగ్ చేయనున్నారు. టెస్ట్ కెప్టెన్ గిల్ తిరిగి వచ్చిన తర్వాత, సంజు శాంసన్ ఓపెనింగ్ స్థానాన్ని కోల్పోవలసి ఉంటుంది. గత 10 ఇన్నింగ్స్‌లలో అతను 3 సెంచరీలు చేశాడు. కానీ, గిల్ జట్టుకు వైస్ కెప్టెన్, అతను ఖచ్చితంగా ఆడతాడు. తిలక్ వర్మ, సూర్యకుమార్ యాదవ్, హార్దిక్ పాండ్యా బలమైన మిడిల్ ఆర్డర్‌ను ఏర్పాటు చేయనున్నారు.శాంసన్, జితేష్ మధ్య పోటీ..

వికెట్ కీపింగ్ కోసం జితేష్ శర్మతో శాంసన్ పోటీ పడబోతున్నాడు. ఇటీవల కేరళ క్రికెట్ లీగ్‌లో శాంసన్ పరుగుల వర్షం కురిపించాడు. దీంతో ప్లేయింగ్-11 కోసం తన వాదనను బలోపేతం చేసుకున్నాడు. ఈ ఫామ్‌ను పరిశీలిస్తే, జట్టు యాజమాన్యం అతన్ని ఫినిషర్ పాత్రకు ఎంపిక చేయవచ్చు. జితేష్ వాదన కూడా బలంగా ఉంది. ఐపీఎల్‌లో ఫినిషర్ పాత్రలో అతను అద్భుతంగా రాణించాడు. అయితే, ఆ టోర్నమెంట్ ముగిసి ఇప్పుడు 3 నెలలకు పైగా గడిచింది. ఇటువంటి పరిస్థితిలో, గౌతమ్ గంభీర్, సూర్యకుమార్ యాదవ్ ప్రస్తుత ఫామ్‌కు ప్రాముఖ్యత ఇచ్చి శాంసన్‌కు అవకాశం ఇస్తారా లేదా జితేష్‌తో వెళ్తారా అనేది చూడాలి.

Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..